జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 94402 31967



రంగారెడ్డి | ఆదివారం 4 అక్టోబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 72 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com


# కామన్ పాస్‌తో ఈజీ జర్నీ

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

### మెట్రో, ఆర్టీసీ బస్సులో సహచర మంత్రులతో కలిసి ప్రయాణం

### కామన్‌పాస్ చార్జీలు ఎక్కువగా ఉన్నాయని ప్రయాణికుల ఫిర్యాదు





హైదరాబాద్:

సమగ్ర ప్రజారవాణా వ్యవస్థ ద్వారా నగరంలో ప్రయాణం సులభతరమవుతుందని, ప్రజారవాణా సంస్థలను ఒకే ప్లాట్‌ఫామ్‌పైకి తీసుకురావడం వల్ల ప్రయాణికులు తమకు అనువైన వ్యవస్థను ఎంపిక చేసుకొనేందుకు అవకాశం ఉంటుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్ సదుపాయాన్ని, ప్రయాణికుల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకొనేందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అజహరుద్దీన్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గణేష్, నవీన్ యాదవ్‌లు అధికారులతో కలిసి శనివారం మెట్రోరైల్, సిటీబస్సులో ప్రయాణం చేశారు. మొదట బేగంపేట్ మెట్రో స్టేషన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు మెట్రోలో పయనించారు.? ఈ సందర్భంగా కామన్‌పాస్ వినియోగంపైన ఆయన ప్రయాణికులతో మాట్లాడారు. మెట్రో ప్రయాణం అనంతరం గమ్యస్థానానికి చేరుకునేందుకు ఆర్టీసీబస్సు సేవలు అందుబాటులో ఉండడంవల్ల సమయం ఆదా అవుతుందని, కానీ అన్ని చోట్ల లాస్ట్‌మైల్ కనెక్టివిటీ లేకపోవడంవల్ల ఇబ్బందిగా ఉంటోందని పలువురు ప్రయాణికులు డిప్యూటీ సీఎం దృష్టికి తెచ్చారు. రెండు సార్లు టిక్కెట్ తీసుకోవలసిన ఇబ్బంది తప్పిందని, కామన్‌పాస్ చార్జీలు మాత్రం చాలా ఎక్కువగా ఉన్నట్లు పలువురు ప్రయాణికులు తెలిపారు. అనంతరం జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి భట్టి విక్రమార్క సహచర మంత్రులతో కలిసి సిటీబస్సులో సెక్రటేరియట్ వరకు పయనించారు. బస్సులోనూ ప్రయాణికులతో ముచ్చటించారు. ఒకే పాస్‌తో మెట్రో, సిటీ బస్సులను వినియోగించుకోవడం వల్ల ఎలాంటి గందరగోళానికి తావు ఉండదని ఈ సందర్భంగా భట్టి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మెట్రో--ఆర్టీసీ సేవలను అనుసంధానం చేశామని, భవిష్యత్తులో ఆటోలు, ఊబర్ వంటి ఇతర రవాణా సేవలను కూడా అనుసంధానం చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందని చెప్పారు.

# బొల్లారం ఆయుధాల చోరీ గుట్టురట్టు




**12 ఆయుధాలు.. 1,912 బుల్లెట్లు స్వాధీనం**

**మాజీ హవల్దార్ సహా ఎనిమిది మంది అరెస్టు**

**ఆయుధాల విక్రయానికి ముందే ఒప్పందం**

**సాయుధ దోపిడీలకు పథకం వేసినట్లు దర్యాప్తులో వెల్లడి**

**ఉగ్రవాద సంబంధాలు లేవు: మల్కాజిగిరి సీపీ బి.సుమతి**



# ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అధికారులే వారధి..!

### సమస్యలు గుర్తించాలి... పరిష్కారానికి కృషిచేయాలి

### మధ్యవర్తులు లేకుండా ప్రభుత్వపథకాలు నేరుగా ప్రజలకు చేరాలి

### ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి...

### మంచాల మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష..

# కేబిదొడ్డి వద్ద బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



# కాంగ్రెస్‌కు వెన్నుదన్నుగా దళిత దండు..!

### ఉప్పల్ నియోజకవర్గం, ఏ,బీ బ్లాక్‌ల ఎస్సీ సెల్ అధ్యక్షుల నియామకం

**ఉప్పల్,అక్టోబర్03, ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ అంటేనే దళిత, బహుజనుల సమూహం. మొదటి నుంచి దళిత, బహుజన వర్గాలు కాంగ్రెస్‌కు అండగా నిలుస్తూ వస్తున్నాయి. ఉప్పల్ నియోజకవర్గం లోనూ ఇదే పరంపర కొనసాగుతోంది. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కావాలి చంద్రయ్య సమక్షంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి



# కేబిదొడ్డి వద్ద బిటీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**20సంవత్సరాల రోడ్డు సమస్యను పరిష్కారం**
**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కృషి తోనే రోడ్డు పనులు**
**సుల్తాన్ పల్లి సర్పంచ్ ఎలుగని ప్రభాకర్ గౌడ్**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కృషి తోనే రోడ్డు పనులు జరుగుతున్నాయని సుల్తాన్ పల్లి సర్పంచ్ ఎలుగని ప్రభాకర్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామపంచాయతీ కేబి దొడ్డి గ్రామం నుండి షాబాద్ రోడ్డు వరకు దాదాపు కిలోమీటర్ దూరం రోడ్డులో భూములు కోల్పోతున్న భూ యజమాని తనకు న్యాయం చేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించడంతో సమస్య పరిష్కారం కాకుండా అలాగే ఉండడంతో ప్రయాణికులు వాహనదారులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం పై కేబి దొడ్డి గ్రామ వార్డు సభ్యులు సుమిత్ర మల్లికార్జున్, సర్పంచ్ ప్రభాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ దండు ఇస్తారిల దృష్టికి తీసుకుపోవడంతో వారు పలుమార్లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి సమస్యను తీసుకుపోయి పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలని విన్నవించడంతో గత కొంతకాలం నుంచి కోర్టు కేసులు వేసిన వారితో మాట్లాడి పలుమార్లు చర్చలు జరిపి రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. శనివారం గ్రామం నుంచి కేబిదొడ్డి గ్రామం నుంచి షాబాద్ రోడ్డు వరకు 25 ఏళ్లుగా నిలిచిపోయిన బీటీ రోడ్డు పనులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి సర్పంచ్ ప్రభాకర్ గౌడ్, మాజీ సర్పంచులు దండు ఇస్తారి, సిద్దేశ్వర్ ముదిరాజ్, ఉప సర్పంచ్ దండు శివ, వార్డు సభ్యురాలు సుమిత్ర మల్లికార్జున్ నాయకులు, కాసుల బాలరాజు గౌడ్,సిద్దిక్, బండ్లగూడం శివకుమార్, దండు మురళి మంద శ్రీనివాస్, బైండ్ల నరసింహ, మంద యాదయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్యాప్టెన్ స్మిత్ మచ్చర్‌కు అభినందనలు,

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,అక్టోబర్ 03, ప్రజా జ్యోతి :** కీలక సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి 174 మంది ప్రాణాలను కాపాడేందుకు చేసిన కృషికి క్యాప్టెన్ స్మిత్ మచ్చర్‌కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ సమీపంలోని జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,క్యాప్టెన్ స్మిత్ మచ్చర్ ధైర్యసాహసం,విధి నిబద్ధత,సమయస్ఫూర్తిని కొనియాడారు.ఆపద సమయంలో ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించి మానవ ప్రాణాలను కాపాడేందుకు చేసిన ప్రయత్నం అభినందనీయమని అన్నారు. "మనిషి జీవితం ఎంతో విలువైనది". ఆపద సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రాణాలను కాపాడేందుకు చేసిన ప్రయత్నం గొప్ప మానవతా సేవ. క్యాప్టెన్ స్మిత్ మచ్చర్ ధైర్యం,విధి నిబద్ధత,బాధ్యతాయుత మైన నిర్ణయం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకం"అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. క్యాప్టెన్ స్మిత్ మచ్చర్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ మల్లాపూర్ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆపద సమయంలో ధైర్యంగా ముందుండి బాధ్యత నిర్వర్తించిన క్యాప్టెన్ స్మిత్ మచ్చర్‌కు మరోసారి హృదయపూర్వక అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు వెన్నుదన్నుగా దళిత దండు..!

## ఉప్పల్ నియోజకవర్గం, ఏ,బీ బ్లాక్‌ల ఎస్సీ సెల్ అధ్యక్షుల నియామకం





**ఉప్పల్,అక్టోబర్03, ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ అంటేనే దళిత, బహుజనుల సమూహం. మొదటి నుంచి దళిత, బహుజన వర్గాలు కాంగ్రెస్‌కు అండగా నిలుస్తూ వస్తున్నాయి. ఉప్పల్ నియోజకవర్గంలోనూ ఇదే పరంపర కొనసాగుతోంది.
మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కావాలి చంద్రయ్య సమక్షంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీల నియామకం జరిగింది. ఈ కమిటీల ద్వారా కాంగ్రెస్ పార్టీకి దళిత వర్గాలు మరింత అండగా నిలవ నున్నాయి.
ఉప్పల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా:
లింగంపల్లి రామకృష్ణ
ఏ బ్లాక్ అధ్యక్షుడిగా, చింతల బాబు రావు,
బీ బ్లాక్ అధ్యక్షుడిగా పాలేటి గౌరి సుదర్శన్,
అదేవిధంగా డివిజన్ అధ్యక్షులుగా,
1. కశ్మాల్ల శంకర్ -- రామంతాపూర్ డివిజన్
2. సీహెచ్ లక్ష్మీనారాయణ -- హబ్సిగూడ డివిజన్
3. శీలం వెంకటేష్ (నవీన్) -- ఉప్పల్ డివిజన్
4. ఏర్పుల సుజాత -- నాచారం డివిజన్
5. చిలక నరేష్ -- హెచ్ఎంటీ నగర్ డివిజన్
6. పాలేటి దేవిడ్ -- చిలకనగర్ డివిజన్
7. ముత్యాల నరేష్ -- వెంకట్ రెడ్డి నగర్ డివిజన్
8. తూర్పాటి జంగయ్య -- బీరప్పగడ్డ డివిజన్

వీరిని డివిజన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అధికారులే వారధి.!

**సమస్యలు గుర్తించాలి... పరిష్కారానికి కృషిచేయాలి**
**మధ్యవర్తులు లేకుండా ప్రభుత్వపథకాలు నేరుగా ప్రజలకు చేరాలి**
**ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి...**
**మంచాల మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష..**



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 3 ప్రజాజ్యోతి:**ప్రభుత్వ పథకాలు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రజలకు చేరినప్పుడే సర్కార్ లక్ష్యం నెరవేరుతుందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అధికారులు వారధిగా పనిచేయాలన్నారు. శనివారం మంచాల మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, సంక్షేమ పథకాల అమలుతీరును సంబంధిత అధికారులను అడిగితెలుసుకున్నారు. అధికారులు హెడ్‌క్వార్టర్‌ను వదిలి, ప్రజల వద్దకు వెళ్తేనే సమస్యలు తెలుస్తాయన్నారు. ఆఫీస్‌కు వచ్చామా... వెళ్లిపోయామా అన్నట్టుగా విధుల నిర్వహణ ఉండకూడదని ఎమ్మెల్యే తెలిపారు.
పంచాయతీ కార్యదర్శులే కీలకం...
గ్రామాల అభివృద్ధి, పేదరికం నిర్మూలనే లక్ష్యంగా ముందుకెళు_న్న తరుణంలో క్షేత్రస్థాయిలో ఉండే పంచాయతీ కార్యదర్శులే కీలకమని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామంలో సమస్యను గుర్తించి, సంబంధితశాఖాధికారికి సమాచారమివ్వాలని చెప్పారు. ప్రతీరోజూ ఏయే అధికారి గ్రామంలో పర్యటిస్తున్నారనేది గ్రామపంచాయతీలో రికార్డు మెయిన్‌టెయిన్ చేయాలని సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు, రోడ్ల పరిస్థితి, ప్రభుత్వ పథకాల అమలును నిత్యం పర్యవేక్షించాలన్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, జీపీవోలతో సమన్వయంతో గ్రామాల అభివృద్ధి సెక్రటరీలు ముందుండి పనిచేయాలన్నారు.
మంచాల రూపురేఖలు మార్చుదాం....
వెనకబడిన ప్రాంతంగా పిలిచే ఈ మండలంలో అత్యున్నత ప్రమాణాలతో ఆరుట్ల టీపీఎస్ ఏర్పాటు చేసి, రాష్ట్రానికే దిక్సూచీగా నిలబెట్టామన్న మల్‌రెడ్డి... మంచాలకు మరో విద్యాకేంద్రం తెస్తామన్నారు. ఇప్పటి వరకు రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు మండలానికి రూ.66కోట్ల నిధులిచ్చామని... ఒక్కో గ్రామానికి సుమారుగా మూడు కోట్లు అందినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మంచాల మండల రూపురేఖలు మార్చేందుకు చేసే ప్రయత్నంలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. విద్యుత్ సరఫరా పట్ల ప్రత్యేకంగా ఆరాతీసిన ఎమ్మెల్యే..



కరెంటు సరఫరాలో ఎలాంటి అంతరాయాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏఎంసీ చైర్మన్ కంబాలపల్లి గురునాథరెడ్డి, మంచాల పిఏసిఎస్ చైర్మన్ వెదిరె హనుమంత్ రెడ్డి, పలు శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల హక్కుల కోసం ఈ యూ, టీఎంయూ, ఎన్ఎంయు జేఏసీ కూటమిని గెలిపించండి

ఉప్పల్, చెంగిచెర్ల బస్ డిపోల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వి.ఎస్. బోస్




**ఉప్పల్, అక్టోబర్ 03,ప్రజాజ్యోతి:**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ( టి జి - టి ఎస్ ఆర్ టి సి ) గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఈ యూ-టీ ఎం యు-ఎన్ఎంయు-జేఏసీ,కూటమిని గెలిపించాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వి.ఎస్. బోస్ ఆర్టీసీ కార్మికులకు పిలుపు నిచ్చారు ప్రభుత్వం లో ఆర్టీసీ కార్మికుల విలీనం, కార్మికుల హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత తదితర అంశాలపై కార్మికులు ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఆయన కోరారు.ఈ సందర్భం గా ఉప్పల్ బస్ డిపో చెంగిచెర్ల బస్ డిపోల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఆర్టీసీ కార్మికులను కలిసి కూటమికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు ఆర్టీసీ కార్మికుల భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన ఎన్నికలు కావడంతో ప్రతి కార్మికుడు బాధ్యతగా ఆలోచించి ఓటు వేయాలని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా నిలవాలని వి.ఎస్. బోస్ సూచించారు "కార్మికుల ఐక్యతే బలం,ఈయూ, టీఎంయూ, ఎన్ఎంయు, జేఏసీ కూటమినే గెలిపిద్దాం"ఈ ప్రచారశీ లో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్, మండల కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, బాపరాజు, ఐలయ్య, జి నాగరాజు,ఇస్తారి,సోమరాజు ఆర్టీసీ కార్మికులు, యూనియన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో ఓబిసి కులగణన చేపట్టాలి.!

ఓబీసీలకు అన్ని రంగాల్లో సామాజిక న్యాయం కల్పించాలి
పీసీసీ రాష్ట్ర ఓబిసి కో ఆర్డినేటర్ వరికుప్పల సుధాకర్
నేడు ఆదివారం శంషాబాద్‌లో ఓబీసీల బహిరంగ సభ
ఓబీసీలు సభకు హాజరై విజయవంతం చేయాలి



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 3 ప్రజాజ్యోతి:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినప్పటికీ ఓబీసీలకు వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా తగిన న్యాయం జరగకపోవడం ఆందోళనకరం అని పీసీసీ రాష్ట్ర ఓబిసి కో ఆర్డినేటర్ వరికుప్పల సుధాకర్ అన్నారు. నేడు ఆదివారం శంషాబాద్‌లో జరగనున్న, ఓబీసీల బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరికుప్పల సుధాకర్ మాట్లాడుతూ... దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు విద్య, ఉద్యోగ, వాణిజ్య, రాజకీయ చట్టసభల్లో సమాన సామాజిక అవకాశాలు కల్పించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అభివృద్ధిలో వెనుకబడిన వర్గాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాల్సిన సమయంలో, వారికి సమాన అవకాశాలు అందకపోవడం వల్ల వారు మరింత వెనుకబడుతున్న పరిస్థితి కొనసాగుతోంది. ఓబీసీల న్యాయపరమైన రాజ్యాంగబద్ధమైన హక్కుల సాధనలో భాగంగా, ప్రస్తుతం నిర్వహించనున్న జాతీయ జనగణనలో ఓబీసీల కులగణనను తప్పనిసరిగా చేపట్టాలని, పిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డిమాండ్ చేశారు. ఓబీసీ ఆధ్వర్యంలో నేడు ఆదివారం శంషాబాద్ లో జరగనున్న బహిరంగ సభలో ఓబీసీలకు రావాల్సిన, అందాల్సిన అంశాలపై భవిష్యత్ కార్యాచరణను బహిరంగ సభలో ప్రకటించనున్నట్లు తెలియజేస్తు, ఈ యొక్క బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని ఆయన ఓబీసీలకు పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు విద్యా సామగ్రి.. పాఠశాలకు కుర్చీల అందజేత



**అల్వాల్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి)** ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని 190వ డివిజన్ పరిధిలోని తుర్కపల్లి ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందజేయడంతో పాటు పాఠశాల అవసరాలను తీర్చేందుకు సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శేఖర్ యాదవ్, ఐటీ సెల్ కన్వీనర్ కరుణ శ్రీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు పాఠశాలకు అవసరమైన కుర్చీలను కూడా అందజేశారు.ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా జీవితాన్ని, దేశ సేవలో ఆయన చేసిన కృషిని వివరించారు. విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని అందించడం, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడమే సేవా సంకల్ప అభియాన్ లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాచర్ల శ్రీనివాస్, ఉదయ్ ప్రకాష్, అనురాధ దేవి, సతీష్ గౌడ్, వినోద్, రమేష్ యాదవ్, వెంకటేశ్వర్లు, శ్రీధర్ వర్మ, వసుంధర, శివ, విద్యాసాగర్, వీరేందర్, భాస్కర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులకు విద్యా సామగ్రి అందించడం, పాఠశాలకు అవసరమైన కుర్చీలను సమకూర్చడం ద్వారా సేవా సంకల్ప అభియాన్ సేవాభావాన్ని చాటిచెప్పింది.

# బొల్లారం ఆయుధాల చోరీ గుట్టురట్టు

**12 ఆయుధాలు.. 1,912 బుల్లెట్లు స్వాధీనం**
**మాజీ హవల్దార్ సహా ఎనిమిది మంది అరెస్టు**
**ఆయుధాల విక్రయానికి ముందే ఒప్పందం**
**సాయుధ దోపిడీలకు పథకం వేసినట్లు దర్యాప్తులో వెల్లడి**
**ఉగ్రవాద సంబంధాలు లేవు: మల్కాజిగిరి సీపీ బి.సుమతి**







**బోయిన్ పల్లి, అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):** సంచలనం సృష్టించిన సికింద్రాబాద్ బొల్లారం మద్రాస్ రెజిమెంట్ ఆయుధాగారం చోరీ కేసు గుట్టును మల్కాజిగిరి పోలీసులు ఛేదించారు. ఆయుధాగారం నుంచి చోరీకి గురైన 12 ఆయుధాలతో పాటు 1,912 బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. కేసులో ప్రధాన నిందితుడు, మాజీ హవల్దార్ ఉప్పుతొల్ల మల్లేశ్ అలియాస్ రాజుతో కలిపి మొత్తం ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి వెల్లడించారు.ఆగస్టు 31న ఉదయం బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్ 20వ బెటాలియన్ ఆయుధాగారం, మందుగుండు సామగ్రి నిల్వ గది తాళాలు పగులగొట్టి ఆయుధాలు అపహరించినట్లు సైనిక అధికారులు గుర్తించారు. లెఫ్టినెంట్ కల్నల్ మయాంక్ గోవితిర్కర్ ఫిర్యాదు మేరకు బొల్లారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**. పదిరోజుల కస్టడీలో వీడిన మిస్టరీ**

నిర్దిష్ట సమాచారంతో సెప్టెంబరు 11న ప్రధాన నిందితుడు మల్లేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట సాయినగర్‌లోని అతడి తండ్రి ఇంట్లో దాచిన చోరీ ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కోర్టు అనుమతితో సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 1 వరకు పది రోజుల పాటు కస్టడీలోకి తీసుకొని విచారించగా మొత్తం కుట్ర వెలుగులోకి వచ్చినట్లు సీపీ తెలిపారు.మల్లేశ్ గతంలో తనతో పనిచేసిన కొండూరి శేషులు, వినోద్‌కుమార్, కుచరకంటి ప్రవీణ్‌ల సహకారంతో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని చోరీ చేసినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు.

**పిస్టల్‌కు రూ.3 లక్షలు.. రైఫిల్‌కు రూ.5 లక్షలు**

చోరీ చేసిన ఆయుధాలను విక్రయించేందుకు కూడా ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసినట్లు పోలీసులు గుర్తించారు. పశ్చిమ బెంగాల్‌లోని బారక్‌పూర్‌కు చెందిన అవి డే అలియాస్ ఓబి, బీర్బల్ షా వాటిని కొనుగోలు చేసేందుకు అంగీకరించినట్లు సీపీ తెలిపారు. ఒక్కో పిస్టల్‌కు రూ.3 లక్షలు, ఒక్కో రైఫిల్‌కు రూ.5 లక్షలు చెల్లించేందుకు ఒప్పందం కుదిరినట్లు విచారణలో వెల్లడైందన్నారు.

**. దోపిడీలకూ పథకం!**

మల్లేశ్ బంధువు ఉప్పుతొల్ల మల్లికార్జున్, స్నేహితుడు చెమ్మకర్ నిరంజన్‌తో కలిసి బ్యాంకులు, నగల దుకాణాలు, సంపన్నులను లక్ష్యంగా చేసుకొని సాయుధ దోపిడీలకు పాల్పడాలని పథకం వేసినట్లు దర్యాప్తులో వెల్లడైందని సీపీ పేర్కొన్నారు. ఇందుకోసం ఆయుధాలను సమకూర్చుకోవాలన్న ఉద్దేశం కూడా ఉన్నట్లు తెలిపారు.

**భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం**

పోలీసులు నాలుగు ఏకే--203 రైఫిళ్లు, ఒక ఇన్సాస్ రైఫిల్, ఆరు 9 ఎంఎం పిస్టళ్లు, ఒక 6.35 బోర్ సివిల్ పిస్టల్‌తో కలిపి మొత్తం 12 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు ఏకే--203కు చెందిన 720, ఇన్సాస్‌కు చెందిన 36, 9 ఎంఎం పిస్టళ్లకు చెందిన 1,156 బుల్లెట్లు.. మొత్తం 1,912 బుల్లెట్లు, మ్యాగజైన్లు, మూడు బైనాక్యులర్లు, ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. 2022లో బారక్‌పూర్‌లో పనిచేస్తున్న సమయంలో బీర్బల్ షా ద్వారా ఓబి నుంచి మల్లేశ్ కొనుగోలు చేసినట్లు చెబుతున్న నాటు తుపాకీని కూడా అచ్చంపేటలోని ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్నారు.

అయితే ఆ తుపాకీని నేరాలకు ఉపయోగించినట్లు ఇప్పటివరకు దర్యాప్తులో వెల్లడికాలేదని సీపీ పేర్కొన్నారు.

**గతంలోనూ చోరీ కేసులు**

మల్లేశ్‌పై గతంలో అచ్చంపేట, అమ్రాబాద్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇళ్ల చోరీ కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. ఓబిపై పశ్చిమ బెంగాల్‌లోని ఖర్దా పోలీస్‌స్టేషన్‌లో ఆయుధాల చట్టం కింద నమోదైన కేసు న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడించారు.

**ఉగ్రవాద సంబంధాలు లేవు**

ఈ కేసులో ఇప్పటివరకు నిర్వహించిన దర్యాప్తులో నిందితులకు ఎలాంటి ఉగ్రవాద లేదా తీవ్రవాద సంబంధాలు గుర్తించలేదని సీపీ బి.సుమతి స్పష్టం చేశారు. ప్రధాన నిందితుడు మల్లేశ్‌ను సెప్టెంబరు 11న జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించగా, మిగిలిన ఏడుగురు నిందితులను అరెస్టు చేసి అక్టోబరు 3న రిమాండ్ నిమిత్తం న్యాయస్థానంలో హాజరుపరుస్తున్నట్లు తెలిపారు.

**అరెస్టయిన నిందితులు**

ఏ--1: ఉప్పుతొల్ల మల్లేశ్ అలియాస్ రాజు -- మాజీ హవల్దార్
ఏ--2: కొండూరి శేషులు -- సిపాయి
ఏ--3: వినోద్‌కుమార్ -- నాయక్
ఏ--4: కుచరకంటి ప్రవీణ్ -- హవల్దార్
ఏ--5: అవి డే అలియాస్ ఓబి -- బారక్‌పూర్
ఏ--6: బీర్బల్ షా -- బారక్‌పూర్
ఏ--7: ఉప్పుతొల్ల మల్లికార్జున్ -- పదర
ఏ--8: చెమ్మకర్ నిరంజన్ -- పదర

# నిర్లక్ష్యానికి నలుగురు బలి ఇకనైనా మేల్కొనాలి.!

**మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి**
**ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల ఫిట్నెస్ ను కఠినంగా తనిఖీ చేయాలి**
**డాక్టర్ మెతుకు ఆనంద్**





**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 3(ప్రజా జ్యోతి):** అనంతగిరి సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంలో నలుగురు మృతి చెందడంపై వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఆయన అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ.. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.25 లక్షలు, ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యం రూ.25 లక్షల చొప్పున మొత్తం రూ.50 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కాళ్లు, చేతులు విరిగి తీవ్రంగా గాయపడిన వారికి రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాకుండా ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల వైద్య ఖర్చులను కూడా ప్రభుత్వమే పూర్తిగా భరించాలని కోరారు. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం బస్సు బ్రేకులు విఫలం కావడం ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పేర్కొన్న ఆనంద్.. ప్రైవేట్ ట్రావెల్స్ వాహనాల ఫిట్‌నెస్‌పై యాజమాన్యాలు, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆర్టీఏ అధికారులు ప్రైవేట్ ట్రావెల్స్ వాహనాల ఫిట్‌నెస్‌ను ఎప్పటికప్పుడు కఠినంగా తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదానికి దారితీసిన కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

# మాట ఇచ్చాం అమలు చేశాం

**డ్రైనేజీ కాలువ నిర్మాణం పనులు ప్రారంభించిన చైర్ పర్సన్**
**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన స్థానిక కౌన్సిలర్ ప్రత్యూష**



**తాండూరు అక్టోబర్ 3 ప్రజా జ్యోతి :-** మాట ఇచ్చాం నేడు అమలు చేశాం అని దాంట్లో మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాండూర్ మున్సిపల్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలపై తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పలు వార్డుల్లో పర్యటించారని చెప్పారు. ఇందులో భాగంగా వార్డు నంబర్--2లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను స్థానిక కౌన్సిలర్ ప్రత్యుష మెహన్, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఇట్టి సమస్యను త్వరలోనే పరిష్కరించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తానని అప్పట్లో హామీ ఇచ్చినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి వెల్లడించారు. శనివారం రోజు స్థానిక కౌన్సిలర్ ప్రత్యూష మోహన్ సమక్షంలో సిసి డ్రైనేజీ కాలువ నిర్మించేందుకు భూమి పూజ చేయడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం ఇచ్చిన హామీకి నేడు నెరవేర్చడం కోసం ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు మంజూరు చేశారని చెప్పారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నాయకుడు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అని గుర్తు చేశారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల అభివృద్దే లక్ష్యంగా ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగిందన్నారు. రెండవ వార్డులో డ్రైనేజీ కాలువ నిర్మాణంతో కాలనీలో మురుగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ప్రత్యూష మోహన్,వార్డు ప్రజలు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# మోకాళ్ల నొప్పి.. వయసు ముదిరిందని వదిలేయొద్దు!

**నిరంతర నొప్పి, వాపు, కదలికల్లో ఇబ్బంది ఉంటే**
**సకాలంలో ఎముకలు, కీళ్ల వైద్యుడిని సంప్రదించాలి**

**నాగారం, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి):** 50 ఏళ్లు దాటిన తర్వాత మోకాళ్లలో నొప్పి, బిగుతు రావడం సహజమేనని భావించి చాలామంది నిర్లక్ష్యం చేస్తుంటారు. అయితే మోకాళ్ల నొప్పి తరచూ రావడం, నిరంతరంగా కొనసాగడం, వాపు కనిపించడం, కదలికలు తగ్గడం, నడవడం, మెట్లు ఎక్కడం లేదా కుర్చీలో నుంచి లేవడం వంటి రోజువారీ పనుల్లో ఇబ్బందులు ఎదురవుతుంటే దానిని కేవలం వయసు ప్రభావంగా భావించకూడదని ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు సూచిస్తున్నారు.మోకాలి నొప్పికి కీళ్ల అరుగుదలతో పాటు గతంలో జరిగిన గాయాలు, అధిక శరీర బరువు, కీళ్లపై అధిక ఒత్తిడి, కండరాల బలహీనత వంటి అనేక కారణాలు ఉండవచ్చు. అందువల్ల నొప్పికి అసలు కారణాన్ని గుర్తించి, సకాలంలో వైద్య సలహా తీసుకోవడం అవసరం.

**ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు**

మోకాళ్లలో పదేపదే నొప్పి రావడం, వాపు, బిగుతు, ఉదయం లేవగానే కదలడానికి ఇబ్బంది, మెట్లు ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు నొప్పి, కుర్చీలో నుంచి లేవడంలో ఇబ్బంది, ఎక్కువ దూరం నడవలేకపోవడం, నడిచే సామర్థ్యం క్రమంగా తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

**ప్రతి నొప్పికీ శస్త్రచికిత్స అవసరం లేదు**

మోకాలి నొప్పి ఉందంటే వెంటనే మోకాలి మార్పిడి శస్త్రచికిత్స అవసరమని భావించాల్సిన అవసరం లేదని వైద్యులు చెబుతున్నారు. నొప్పికి కారణం, సమస్య తీవ్రత, కీళ్ల కదలిక, వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, రోజువారీ జీవితంపై నొప్పి చూపుతున్న ప్రభావం వంటి అంశాలను పరిశీలించిన తర్వాతే చికిత్సా విధానాన్ని నిర్ణయిస్తారు.

ప్రారంభ దశలో ఉన్న సమస్యలను సరైన వ్యాయామం, కదలికల సాధన, శరీర బరువు నియంత్రణ, జీవనశైలిలో మార్పులు, అవసరాన్ని బట్టి వైద్యుల సూచన మేరకు మందులు వంటి విధానాలతో నియంత్రించే అవకాశం ఉంటుంది.

**నొప్పిని భరించడం పరిష్కారం కాదు**

కిమ్స్--సన్‌షైన్ ఆసుపత్రుల సీనియర్ ఎముకలు, కీళ్ల మరియు కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ టీ. చిరంజీవి మాట్లాడుతూ, “50 ఏళ్ల తర్వాత వచ్చే మోకాళ్ల నొప్పిని సాధారణ వృద్ధాప్య లక్షణంగా భావించి నిర్లక్ష్యం చేయకూడదు. చాలామంది నొప్పిని భరిస్తూ దీర్ఘకాలం నొప్పి నివారణ మందులపై ఆధారపడుతుంటారు. అయితే మోకాలి నొప్పికి అసలు కారణాన్ని గుర్తించడం చాలా ముఖ్యం” అని తెలిపారు.“మోకాళ్లలో పదేపదే నొప్పి రావడం, వాపు, బిగుతు, మెట్లు ఎక్కేటప్పుడు ఇబ్బంది, కుర్చీలో నుంచి లేవడంలో సమస్య లేదా నడిచే దూరం క్రమంగా తగ్గిపోవడం వంటి లక్షణాలు ఉంటే వైద్య నిపుణుడిని సంప్రదించాలి. ప్రతి మోకాలి నొప్పికీ శస్త్రచికిత్స అవసరం ఉండదు. సమస్య ప్రారంభ దశలో ఉంటే సరైన వ్యాయామం, కదలికల సాధన, బరువు నియంత్రణ, జీవనశైలిలో మార్పులు వంటి విధానాలతో కూడా మంచి ఫలితాలు పొందవచ్చు” అని వివరించారు.

**కదలికే కీళ్ల ఆరోగ్యానికి కీలకం**

వయసు పెరిగే కొద్దీ శారీరక చురుకుదనం తగ్గడం వల్ల




కండరాల బలం కూడా తగ్గే అవకాశం ఉంటుందని డాక్టర్ చిరంజీవి తెలిపారు. కండరాల బలం, శరీర బరువు, శారీరక చురుకుదనం వంటి అంశాలు మోకాళ్ల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని చెప్పారు.వయసుకు, ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా శారీరక చురుకుదనం కొనసాగించడం, శరీర బరువును నియంత్రించుకోవడం, మోకాళ్లలో నిరంతర నొప్పి ఉన్నప్పుడు స్వయంగా మందులు వాడకుండా నిపుణుల సలహా తీసుకోవడం ద్వారా కదలికలను ఎక్కువకాలం కొనసాగించవచ్చని సూచించారు. “నొప్పిని భరించడం చికిత్స కాదు. నొప్పికి కారణాన్ని గుర్తించి, సరైన సమయంలో సరైన చికిత్స తీసుకోవడం ద్వారా కదలికను, స్వతంత్రతను, జీవన నాణ్యతను కాపాడుకోవచ్చు” అని డాక్టర్ చిరంజీవి పేర్కొన్నారు.

# నూతన సీఐ శ్రీధర్ రెడ్డికి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

**పేట్ బషీరాబాద్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి )** పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ శ్రీధర్ రెడ్డిని సాయిబాబా నగర్ 292 కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు ఆకుల హరికిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ శ్రీధర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. నూతన బాధ్యతల్లో సీఐ శ్రీధర్ రెడ్డి విజయవంతంగా కొనసాగుతూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని నాయకులు ఆకాంక్షించారు.




# బతుకమ్మ వెలుగులకూ పన్నుల సాకులా?

**లైట్లు అడిగితే పన్నుల ప్రస్తావన ఎందుకు..?**
**పన్నులు వసూలు చేయాల్సింది అధికారుల బాధ్యతే.. ప్రజాప్రతినిధులపై నెపం తగదు**
**కౌన్సిలర్ సద్ది నిషిత రెడ్డి**




**మేడ్చల్, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఆడపడుచులు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకునే బతుకమ్మ వేడుకలకు అవసరమైన లైట్లను ఏర్పాటు చేయాలని కోరితే పన్నుల వసూళ్ల అంశాన్ని తెరపైకి తీసుకురావడంపై ఎల్లంపేట్ 22వ వార్డు కౌన్సిలర్ సద్ది నిషిత రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బతుకమ్మ వేడుకలకు వెలుగులు ఏర్పాటు చేయాలని ప్రజల తరఫున కోరినప్పుడు, గత ఆరు నెలలుగా మైసిరెడ్డిపల్లికి సంబంధించిన పన్నులు రావడం లేదని కమిషనర్ పేర్కొనడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. పన్నులు వసూలు చేయాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉంటుందని నిషిత రెడ్డి స్పష్టం అన్నారు. పన్నుల వసూళ్లు, బకాయిల గుర్తింపు, నోటీసులు జారీ చేయడం, వసూళ్లను పర్యవేక్షించడం వంటి పనులు సంబంధిత మున్సిపల్ యంత్రాంగం, రెవెన్యూ సిబ్బంది పరిధిలో ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ప్రజలు ఎన్నుకున్న కౌన్సిలర్‌గా తన బాధ్యత వార్డులోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, అభివృద్ధి పనుల కోసం సమన్వయం చేయడం, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా అధికారులను కోరడమేనని చెప్పారు. “పన్నులు వసూలు చేయాల్సిన బాధ్యత అధికారులది. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే బాధ్యత ప్రజాప్రతినిధులది. బతుకమ్మ వేడుకలకు లైట్లు ఏర్పాటు చేయాలని అడిగితే పన్నులు రావడం లేదంటూ కమీషనర్ కృష్ణ రెడ్డి సమాధానం చెప్పడం సరైన విధానం కాదు” అని నిషిత రెడ్డి అన్నారు. అంతేకాకుండా ఒక ప్రజాప్రతినిధిగా అవసరమైన పనుల కోసం కమిషనర్‌ను కలిస్తే ప్రతి పనికి నా దగ్గరకు రావద్దు.. కింది స్థాయి సిబ్బందిని సంప్రదించండి అనే విధంగా చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాల్సి ఉండగా, బాధ్యతలను ఒకరిపై మరొకరు నెట్టడం సరికాదని నిషిత రెడ్డి పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించే ప్రాంతాల్లో తగిన వెలుతురు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. పన్నుల వసూళ్లలో లోపాలు ఉంటే వాటిని సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యలకు వాటిని అడ్డంకిగా చూపకూడదని నిషిత రెడ్డి డిమాండ్ చేశారు.

# ఇనాం భూములపై వివాదం



**దూలపల్లి అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దూలపల్లి శివారులోని సర్వే నంబర్లు 81, 82, 83లో ఉన్న సుమారు ఎకరా 30 గుంటల ఇనాం భూమిపై వివాదం నెలకొంది. గతంలో ఈ భూమిని దళితులకు ఇనాం భూమిగా కేటాయించినట్లు స్థానికులు చెబుతున్నారు. 1996లో ఇందులో ఎకరా 16 గుంటల భూమిని ఓ మార్వాడి వ్యాపారవేత్తకు విక్రయించినట్లు సమాచారం. ఆ భూమికి సంబంధించి ఓనర్‌షిప్ కూడా వచ్చినట్లు పేర్కొంటున్నారు. అయితే మిగిలిన భూమిపై ప్రస్తుతం హక్కుల వివాదం కొనసాగుతోంది. మిగిలిన భూమిని తమకు కేటాయించాలని కొందరు దళితులు అధికారులకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. సూరకంటి శ్రావణ్ తదితరులు కూడా భూమి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. ఇనాం భూమి కావడంతో గతంలో జరిగిన క్రయవిక్రయాలు, భూమి హక్కులు, రెవెన్యూ రికార్డులపై సమగ్ర విచారణ జరిపించాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత రికార్డులను పరిశీలించి భూమి హక్కులపై స్పష్టత ఇవ్వాలని అధికారులను కోరుతున్నారు.

# ఆదర్శ శంషాబాద్ గా అభివృద్ధికి కృషి

**వరద నీటి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం**
**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**శంషాబాద్ సర్కిల్ బాలాజీ కాలనీ, సంఘీ గూడ లో 2.88 కోట్ల నిధులతో స్మార్ట్ వాటర్ డ్రైవ్ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి)** ఆదర్శ శంషాబాద్ గా అభివృద్ధికి కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ సర్కిల్ కొత్వాల్ గూడ డివిజన్ బాలాజీ కాలనీ, శంషాబాద్ డివిజన్ సంఘీ గూడ లో 2.88 కోట్ల నిధులతో చేపట్టిన స్మార్ట్ వాటర్ డ్రైవ్ వరద నీటి కాలువ) పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్ని రోజులుగా బాలాజీ కాలనీతో పాటు సంఘీ గూడ వద్ద వర్షం పడితే వరద నీరు అంతా రోడ్డుపై చేరి ప్రజలు,వాహనదారులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని దాని దృష్టిలో ఉంచుకొని స్మార్ట్ వాటర్ డ్రైవ్ వరదనీటి కాలువను నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రజల సౌకర్యార్థం మరుగ ని సమస్యలు శాశ్వతంగా పరిష్కరించే దేశంతో శంకుస్థాపన పనులు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇంకా మిగిలి ఉన్న పనులను మరిన్ని నిధులు తీసుకువచ్చి అంచలంచలుగా పూర్తి చేస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, శంషాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్,కొత్వాల్ గూడ అధ్యక్షుడు బొబ్బిలి శేఖర్, బాలాజీ కాలనీ అధ్యక్షుడు శేఖర్ గుప్త ఉపాధ్యక్షులు రాజు యాదవ్, శంకర్ నాయక్, కాలనీ నాయకులు రామ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మురళి,నాయకులు చెన్నం అశోక్, మహేందర్ రెడ్డి, మైలారం సులోచన, శ్రీనివాస్ గౌడ్, చేవెళ్ల ప్రసాద్, శ్రీకాంత్ యాదవ్, మహేందర్ ముదిరాజ్,శ్రీకాంత్ గౌడ్, ముద్దం మల్లారెడ్డి,ప్రభాకర్ యాదవ్, సంతోష్ గౌడ్, ప్రభాకర్ యాదవ్,ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పాఠశాలల్లో గెస్ట్ స్పెషల్ ఎడ్యుకేటర్ల నియామకం

**పరిగి మండలానికి రెండు పోస్టులు --**
**అక్టోబర్ 7 దరఖాస్తులకు చివరి తేదీ**

**పరిగి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు నాణ్యమైన విద్యా సహాయం, ప్రత్యేక సేవలు అందించేందుకు పీఎం శ్రీ పాఠశాలల్లో గెస్ట్ స్పెషల్ నీడ్స్ ఎడ్యుకేటర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి యం. అంజయ్య పత్రిక ప్రకటనలో పేర్కన్నారు. ఈ నియామకాలు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన నిర్వహించనున్నట్లు తెలిపారు. పరిగి మండలానికి మొత్తం రెండు పోస్టులు కేటాయించగా, పీఎం శ్రీ కేజీబీవీ నస్కల్‌లో ఒక పోస్టు, పీఎం శ్రీ టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ తుంకులగడ్డ, పరిగిలో ఒక పోస్టు భర్తీ చేయనున్నారు. బి.ఎడ్ (స్పెషల్ ఎడ్యుకేషన్), బి.ఎడ్ (జనరల్)తో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్ డిప్లొమా లేదా పీజీ డిప్లొమా తదితర నిర్దేశిత అర్హతలు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైన వారికి నవంబర్ 2026 నుంచి మార్చి 2027 వరకు ఐదు నెలల కాలానికి నెలకు రూ.16,500 గౌరవ వేతనం చెల్లించనున్నట్లు వెల్లడించారు. అర్హతలు, అనుకూలత, నిబంధనల ప్రకారం స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు, సంబంధిత అనుభవం ఉన్న వారికి కూడా అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన స్పెషల్ ఎడ్యుకేటర్లు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను గుర్తించడం, వారి అవసరాలను అంచనా వేయడం, విద్యా సహాయం అందించడం వంటి బాధ్యతలు నిర్వహించనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. అక్టోబర్ 7, 2026 దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీగా నిర్ణయించినట్లు మండల విద్యాధికారి వెల్లడించారు.



# అనంతగిరి ఘాట్ ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా

**క్షతగాత్రులకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం**
**బాధితులను పరామర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు**








**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):** అనంతగిరి గుట్ట లో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు జిల్లా ఇన్‌చార్జి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను వికారాబాద్ జిల్లా ఆస్పత్రిలో మంత్రి పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో నలుగురు మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం మెడిక్యూర్, ఈషా ఆసుపత్రులకు వెళ్లిన మంత్రి అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. బాధితులకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు.

క్షతగాత్రులను కాపాడిన యువకులకు అభినందనలు:
ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి రోడ్డు పక్కన మొక్కజొన్నలు విక్రయిస్తున్న యువకులు క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించడంలో కీలకంగా సహకరించారు. ప్రమాద సమయంలో మానవతా దృక్పథంతో స్పందించి బాధితుల ప్రాణాలను కాపాడేందుకు చేసిన సేవలను మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, శాసనసభ్యులు బుయ్యాని మనోహర్‌రెడ్డి, కాలే యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్థ సుధాకర్‌రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# శంషాబాద్ లో జరిగే ఓబిసి మహాసభకు భారీగా తరలిరావాలి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**శంషాబాద్ లో ఓబిసి మహా గర్జనకు సర్వం సిద్ధం**
**సభ స్థలి ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యేలు, డిసిసి అధ్యక్షులు**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ లో జరిగే ఓబిసి మహాసభకు భారీగా తరలిరావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు.నేడు (ఆదివారం) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ వేదికగా జరగనున్న ఓబిసి మహా గర్జన బహిరంగ సభకు సర్వం సిద్ధమైంది.శనివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్ సభ వేదిక గ్యాలరీలు, పార్కింగ్, తాగునీరు తదితర ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఓబిసి ల ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓబిసిలకు చేస్తున్న అన్యాయాన్ని నిలదీసేందుకే ఈ మహా గర్జన అని స్పష్టం చేశారు.ఈ సభకు ముఖ్య అతిథిగా ఏఐసిసి ఓబిసి నేషనల్ చైర్మన్ అనిల్ జైహింద్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లు హాజరవుతారని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి పెద్దఎత్తున ఓబిసి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యేలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్, షాద్‌నగర్ నియోజకవర్గాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ,డివిజన్ ల అధ్యక్షులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ శాంతి పురస్కారానికి మడిగల విజయభాస్కర్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ సంఘ సేవకులు, అంతర్జాతీయ భారత మానవ హక్కుల కమిటీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగల విజయభాస్కర్ రెడ్డిని మహాత్మా గాంధీ శాంతి పురస్కారం-2026కు ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పురస్కారం గాంధీ 157వ జయంతి, అంతర్జాతీయ అహింసా దినోత్సవాల ముగింపు సందర్భంగా అక్టోబర్ 8న ఉదయం 10 గంటలకు అబిడ్స్ బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో అవార్డు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. శాంతి, మతసామరస్యం, పర్యావరణ పరిరక్షణ, నిరుపేదలకు విద్యా-వైద్య సహాయం, మొక్కల నాటకం, మహిళల హక్కులు, బాలల విద్య, రోడ్డు భద్రత, నిరాశ్రయులు, వృద్ధులకు సేవలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి ప్రొ.వి.బాలకృష్ణారెడ్డి, ప్రొ.సూర్య ధనంజయ్, రిటైర్డ్ జస్టిస్ వామన్ రావు తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.

# అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడండి

**41/13లో రెండు ఎకరాల ఐదు గంటలు మార్కెట్ విలువ 300 కోట్లు**
**కానా మేట్ భూములను సర్వే చేయండి**
**అధికారులు స్పందించకుంటే ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి పానుగంటి పర్వతాలు సిపిఐ రాష్ట్ర సమితి**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి మండల పరిధి కానమెట్ సర్వేనెంబర్ 41 /13. లో ప్రభుత్వ భూమి రెండు ఎకరాల 5 గుంటలు కబ్జా చేసినా వాళ్లపై ల్యాండ్ గ్రాఫింగ్ కేసు నమోదు చేయాలి అందులో ఉన్న.. కబ్జాకు ప్రయత్నించిన రేకులు సీకులను తొలగించి ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి పోలీసు నిగా ఉండే విధంగా ఎమ్మార్వో తక్షణమే చేయాలని సిపిఐ శేర్లింగంపల్లి నియోజకవర్గ కమిటీ కోరింది..! కామెంట్ ప్రభుత్వ భూములను సర్వే చేసి ఎవరు ఎంత భూమి కబ్జా చేసింద్రు ఎంత భూమి మిగులు ఉంది సమగ్ర విచారణ జరిపి వాటిని కాపాడుటకు హైడ్రా సహకారం తీసుకొని ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి కబ్జాకు పాల్పడిన వారిని అరెస్టు చేయాలి.రెండు రోజులలో చేయకపోతే శేర్లింగంపల్లి మండలం తహసీల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున సిపిఐ కార్యకర్తలతో ఆఫీస్ ముట్టడి చేస్తామని తెలిపారు.డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసినారు.ఈ కార్యక్రమంలో పానుగంటి పర్వతాలు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి రామకృష్ణ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే చందు యాదవ్ శేర్లింగంపల్లి మండల సీపీఐ కార్యదర్శి కే వెంకటస్వామి డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు. బి నారాయణ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 204వ అన్నదాన కార్యక్రమం

**హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** చందానగర్ హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం శనివారం 204వ వారానికి చేరుకుంది. చందానగర్, గంగారం లోని హోప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఈ 204వ అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ స్వయంగా పాల్గొని,నిరుపేదలకు, వృద్ధులకు, వికలాంగులకు స్వయంగా వడ్డించారు.దాదాపు 3200 మందికి పైగా భోజనం అందించడం విశేషం. ఈ సందర్భంగా చైర్మన్ కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. 2019 లో మొదలైన మా ఈ అన్నదాన ప్రయాణం నేడు 204వ వారానికి చేరుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆకలితో ఎవరూ నిద్రపోకూడదు అనే లక్ష్యంతో ప్రతి శనివారం తప్పకుండా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.3200 మందికి అన్నం పెట్టగలగడం మా అదృష్టం.సేవే మన ధర్మం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు, స్థానిక నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం గుండె గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** ఓపెన్ డ్రైనేజీపై అధికారుల నిర్లక్ష్యం
కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించాలి అని గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు.మక్త మహబూబ్‌పేట్ 241 డివిజన్ స్మశాన వాటికలో ఓపెన్ డ్రైనేజీతో మురుగునీరు బహిరంగంగా ప్రవహిస్తూ దుర్వాసన,దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం దారుణం.ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండె గణేష్ ముదిరాజ్ విమర్శించారు.తక్షణమే డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, శాశ్వత పైపులైన్ ఏర్పాటు చేయాలి. ఇకనైనా ప్రభుత్వం స్పందించకపోతే ప్రజల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని

# రాజకీయ మచ్చలేని జీవితం తనది

**అభివృద్ధిలో కలిసి సాగుదాం సద్విమర్శలు చేద్దాం దుర్విమర్శలు కాదు**

**బయట విమర్శించడం లోన కాళ్లు పట్టుకోవడం**



**యాలాల్ అక్టోబర్ 3 ప్రజాజ్యోతి** 30 సంవత్సరాల నుండి రాజకీయ జీవనం కొనసాగిస్తున్నానని పిఎసిఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి అన్నారు. శనివారం యాలాల మండల పరిధిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ... ఏ ఒక్క పర్యాయం కూడా తనపై ఏ ఒక్కరు విమర్శలు చేయలేదని అన్నారు. ఏ గ్రామంలో అయినా తనపై ఒక్క మచ్చ లేదన్నారు. పిఎసిఎస్ వైస్ చైర్మన్ గా పదవిలో ఉన్నప్పుడు ఈ విషయాన్ని ఎందుకు బయట పెట్టలేదన్నారు. పిఎసిఎస్ వైస్ చైర్మన్ పోస్ట్ పోయిన తర్వాత ఇప్పుడు అవినీతి గుర్తుకొచ్చిందా అని ఎద్దేవా చేశారు. అధికారులు నిజా నిజాలు నీకు తేల్చడానికి సోదాలు నిర్వహించి రిపోర్టు కూడా అందించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో రెండున్నర కోట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. రెండు కోట్ల రూపాయలతో గోదాం నిర్మించడం జరిగిందన్నారు. మిగతా 50 లక్షలు కాంట్రాక్టర్ కు చెల్లించలేదు, మిషన్లు తీసుకురాలేదన్నారు. వైస్ చైర్మన్ సంతకం కూడా అప్పుడు పెట్టడం జరిగిందన్నారు. అప్పుడు అవినీతి జరుగుతుందని అతనికి తెలియదా అని అన్నారు. అప్పుడు గుర్తుకు రాని అవినీతి పోస్టు పోయిన తర్వాత ఎందుకు గుర్తుకొస్తుంది అన్నారు. కాంట్రాక్టర్కు అధిక పని ఒత్తిడి ఉండడం వల్ల కొంచెం ఆలస్యం అయిన మాట వాస్తవమేనన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేరు మరోసారి ప్రస్తావిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు. నీకు చాతనైతే నాతో తేల్చుకొని తప్ప ఈ వివాదంలోకి ఎమ్మెల్యేలు లాగడం సరికాదన్నారు. తెల్ల రేషన్ కార్డులు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే కదా అని అన్నారు. జుంటుపల్లి ప్రాజెక్టు పనులు నడుస్తున్నాయి ఆ విషయం కల్పించడం లేదా అన్నారు. కొత్తగా 2 సబ్ స్టేషన్లు తేవడం జరిగింది ఆ విషయాన్ని మర్చిపోయారా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది భవిష్యత్తులో తమకు పని ఏమీ ఉండదని ఈ విధంగా అపవాదులు మోపడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. అబద్ధాలు రెండుసార్లు చెప్తే నిజం అయిపోతుంది అనే భావనలో వారు ఉన్నట్టున్నారన్నారు. అనంతరం పిఎసిఎస్ చైర్మన్ అనిల్ కుమార్ మాట్లాడుతూ... మండలానికి 700 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగిందన్నారు. అందులో 550 బిల్లు పూర్తి కావడం జరిగిందన్నారు. అందులో 400 ఇండ్ల గృహప్రవేశాలు కావడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామాన్ని యాలాల మండలంలో చూపిస్తారా అని అన్నారు. పది సంవత్సరాల్లో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లేనా మంజూరు చేసి ఇచ్చారా అని అన్నారు. సద్విమర్శలు చేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. మండల అభివృద్ధిలో అందరూ కలిసి ముందుకు సాగినప్పుడే మంచి పేరు వస్తుందన్నారు. తప్పు ఎవరు చేసినా ఎత్తిచూపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు. అనంతరం కాంట్రాక్టర్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... రైస్ మిల్ గోదాం నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగలేదన్నారు. తాను సాంక్షన్ అయినా రెండున్నర కోట్లలో రెండు కోట్ల మాత్రమే తీసుకొని గోదాం నిర్మాణం చేయడం జరిగిందన్నారు. మిషనరీ డబ్బులు తను తీసుకోలేదని, ఆ మిషనరీకి తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్ మహిపాల్, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీధర్, పిఎసిఎస్ డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు గురు రాజ్ జోషి, పవన్ రెడ్డి, తిమ్మాయిపల్లి సర్పంచ్ అమర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ సింహగర్జనను జయప్రదం చేయాలి

చేవెళ్ల నుంచి భారీగా తరలిరావాలి

కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్



**చేవెళ్ల అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి):** ఓబీసీల హక్కులు, సామాజిక న్యాయం కోసం శంషాబాద్ మండలం గొల్లపల్లిలో ఆదివారం నిర్వహించనున్న 'ఓబీసీ సింహగర్జన' మహాసభను జయప్రదం చేయాలని చేవెళ్ల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పిలుపు మేరకు పీసీసీ ఓబీసీ చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఈ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సభ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు గొల్లపల్లిలో జరగనుంది. ఓబీసీల హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో తగిన ప్రాతినిధ్యం కోసం నిర్వహిస్తున్న ఈ సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఐక్యతను చాటాలని శ్రీనివాస్‌గౌడ్ కోరారు. 'జిస్కీ జిత్నీ సంఖ్యా.. ఉత్నీ హిస్సేదారీ' అనే నినాదాన్ని సాకారం చేసేందుకు ఓబీసీ సోదరులు, యువత, మహిళలు, కాంగ్రెస్ శ్రేణులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సభకు ఏఐసీసీ ఓబీసీ చైర్మన్ డా.అనిల్ జైహింద్ యాదవ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఏఐపీసీ చైర్మన్ మధు యాస్కీగౌడ్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఏఐసీసీ ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ కోఆర్డినేటర్ కొప్పుల రాజు తదితరులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా స్థాయి నాయకులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.చేవెళ్ల పరిధిలోని మున్సిపల్ చైర్‌పర్సన్లు, పీఏసీఎస్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని శ్రీనివాస్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు

**రైతులు వ్యవసాయ అధికారుల సూచనలను పాటించాలి**

**అంతారం రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు**

**రైతులు ఎవరు నష్టపోవద్దు**

**తాండూరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి**

**మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్**

**తాండూరు సబ్ డివిజన్ వ్యవసాయ అధికారిణి కే అరుణ**



**తాండూరు అక్టోబర్ 3 ప్రజా జ్యోతి:-** రైతులు ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు పొందవచ్చని తాండూరు సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారిణి కే అరుణ రైతులకు సూచించారు. శనివారం రోజు తాండూరు మండల అంతారం గ్రామంలోని రైతు వేదిక భవనంలో శనివారం రోజు ప్రకృతి వ్యవసాయం అనే అంశంపై జరిగిన సదస్సుకు ముఖ్యఅతిథులుగా తాండూరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వినియోగంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదువ్వడంతో అనేకమంది రైతులు అప్పుల పాలవుతున్నారని గుర్తు చేశారు. దీంతో తెలంగాణ వ్యవసాయ శాఖ సూచనల మేరకు రైతులందరూ కూడా ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిందిగా సూచించారు. దీని ద్వారా రైతులకు పెట్టుబడి లేకుండానే పంటలు పండించవచ్చని సూచించారు. ప్రతి రైతు తమ పొలంలో దేశీ ఆవును పెంచి స్థానికంగా లభించే ప్రకృతి ఆకు రసాలతో జీవామృతం తయారు చేసి పంటలపై పిచ్చిగారి చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంలో పండిన పంటలకు మార్కెట్ లో కూడ మంచి డిమాండ్ ఉందన్నారు. ప్రస్తుతం మార్కెట్లో అనేక కల్తి పదార్థాలు లభిస్తున్న క్రమంలో ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలు పండించడంతో కల్తీ లేని ఆహారం అందించడం ఎంతో శ్రేయస్కరమన్నారు. అంతేకాకుండా భూమిని కూడ రసాయనాల వినియోగం నుండి కాపాడుకోవచ్చని చెప్పారు. రైతులకు వ్యవసాయ మార్కెట్ ద్వారా అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం



చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంతారం గ్రామ సర్పంచ్ జంగని లక్ష్మి వెంకటయ్య, ఏఈఓ సుమా, పలువురు క్లస్టర్ వ్యవసాయ అధికారులు ,రైతులు పాల్గొన్నారు.

# హెచ్చరిక బోర్డుల్లేవు.. వాహనదారులకు తిప్పలే

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రెండు కిలోమీటర్లు వెళ్లి తిరిగి వస్తున్న వాహనదారులు..

సొంత ఖర్చుతో సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన సామాజిక కార్యకర్త



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 3(ప్రజా జ్యోతి )** రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నా.. వాహనదారులను అప్రమత్తం చేసేందుకు కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సూరారం ఎక్స్‌రోడ్ నుంచి బౌరంపేట్, శంబిపూర్ , ఐడీఏ బొల్లారం, మియాపూర్ వైపు వెళ్లే మార్గంలో సూరారం గ్రామం విశ్వకర్మ కాలనీ ప్రాంతం దాటిన తర్వాత రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. కాగా పనులు జరుగుతున్న విషయాన్ని ముందుగానే తెలియజేసే సూచికలు, హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో భారీ వాహనాలతో పాటు చిన్న వాహనాలు సైతం సుమారు రెండు కిలోమీటర్లు వెళ్లి తిరిగి వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొంది. వాహనదారుల ఇబ్బందులను గమనించిన మాజీ లారీ యజమాని, నార్త్ రన్ సిటీ ఇసుక లారీల సంఘం మాజీ కార్యదర్శి, సామాజిక--పర్యావరణ కార్యకర్త రవీందర్ ముదిరాజ్ స్పందించారు. అధికారుల కోసం ఎదురుచూడకుండా తన సొంత ఖర్చుతో మూడు సూచిక బ్యానర్లు ఏర్పాటు చేసి వాహనదారులకు ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచించారు. సూరారం చౌరస్తా నుంచి కట్టమైసమ్మ ఆలయం--బహదూర్పల్లి ఎక్స్‌రోడ్ చౌరస్తా వరకు వెళ్లి ఎడమవైపు తిరిగి బౌరంపేట్, ఐడీఏ బొల్లారం, బాచుపల్లి వైపు వెళ్లాలని వాహనదారులకు సూచిస్తూ బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాగేందర్, బాబు, నవీన్‌కుమార్,కార్తీక్, రాకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి తాము ఇబ్బంది పడుతున్నా ప్రజల భద్రత కోసం స్వచ్ఛందంగా ముందుకొచ్చి సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంపై స్థానికులు, వాహనదారులు రవీందర్ ముదిరాజ్‌ను అభినందించారు. ఇలాంటి బాధ్యతాయుతమైన వ్యక్తులు ఉన్నంతకాలం ప్రజా ప్రయోజనం, న్యాయం బతికే ఉంటాయి అంటూ ఆయన సేవలను కొనియాడారు.

# గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా ఎఫ్‌పీటీఏ 65వ వార్షిక

## సర్వసభ్య సమావేశం, కాన్ఫరెన్స్ 2026 ప్రారంభం




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** ఫెడరేషన్ ఆఫ్ పేపర్ ట్రేడర్స్ అసోసియేషన్స్ (ఎఫ్‌పీటీఏ), తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ (టీపీఎంఏ) ఆధ్వర్యంలో మాదాపూర్‌లోని నోవాటెల్ హెచ్ఐసీసీలో ఏర్పాటు చేసిన ఎఫ్‌పీటీఏ 65వ వార్షిక సర్వసభ్య సమావేశం,కాన్ఫరెన్స్ 2026 ను గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ప్రారంభించారు.ఈనెల 5వ తేదీ వరకు జరగనున్న ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా వెయ్యి మందికి పైగా కాగిత వ్యాపారులు హాజరుకానున్నారు.ఈ సందర్భంగా ఎఫ్‌పీటీఏ ప్రెసిడెంట్ నామినీ టీ కిషన్ సింగ్ మాట్లాడుతూ... కాగితం మిల్లులకు,వినియోగదారులకు మధ్య పేపర్ వ్యాపారులు కీలకమైన వారధిగా పని చేస్తున్నారని చెప్పారు.ప్రచురణకర్తలు,నోట్‌బుక్ తయారీదారులు, ప్రింటర్లు, కన్వర్టర్లతో పాటు పలు ఇతర పరిశ్రమలకు కాగితాన్ని సరఫరా చేస్తున్నారని తెలిపారు.కాగితం అనేది కేవలం ఒక సాధారణ వస్తువు మాత్రమే కాదని,అది మన జీవితాల్లో,మన ఆర్థిక వ్యవస్థలో,దేశ నిర్మాణంలో అంతర్భాగమని పేర్కొన్నారు.కాగితానికి మద్దతు ఇవ్వండి,కాగితాన్ని ఉపయోగించండి, కాగితాన్ని ప్రేమించండి ఇదే తమ నినాదమన్నారు.ఈ రంగానికి అవసరమైన మద్దతును,ముఖ్యంగా గిడ్డంగుల కొరతను గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌తో సహా పలు ప్రాంతాల్లో కాగితాన్ని నిల్వ చేయడానికి, పరిశ్రమలకు సమర్థవంతంగా సరఫరా చేయడానికి అందుబాటు ధరల్లో స్థలాలు లభించకపోవడం ఒక పెద్ద సవాలుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అభిషేక్ విజయ్‌వర్గీయ మాట్లాడుతూ... ఏటా 2.4 కోట్ల టన్నులకు పైగా ఉత్పత్తి చేస్తూ ఆర్థిక వ్యవస్థకు లక్ష కోట్లకు పైగా మద్దతు ఇస్తూ,దాదాపు 5 లక్షల మందికి ప్రత్యక్షంగా, 15 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న భారతీయ కాగిత పరిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ఒక కీలక స్తంభంగా ఉందని పేర్కొన్నారు.అయినా,ప్రపంచ సగటు తలసరి కాగిత వినియోగం సుమారు 57 కిలోలుగా ఉండగా,భారతదేశంలో ఇది కేవలం 16 కిలోలు మాత్రమే ఉందని,ఇది పరిశ్రమ విస్తరణకు ఉన్న అపారమైన అవకాశాలను సూచిస్తోందని తెలిపారు. ఈ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) కాగిత వ్యాపారులు,తయారీదారులు, పారిశ్రామిక ప్రముఖులు,నిపుణులను ఒకచోట చేర్చి సాంకేతిక సదస్సులు,పరిశ్రమ పురోగతి,కొత్త అవకాశాలు,సవాళ్లపై సమగ్ర చర్చలకు వేదికగా నిలుస్తోందని అన్నారు.ధరలలో హెచ్చుతగ్గులు, పెరుగుతున్న దిగుమతులు, పన్నుల విధానం,వర్కింగ్ క్యాపిటల్ కొరత,సుస్థిరత, సాంకేతికత,కాగిత వినియోగాన్ని పెంచే మార్గాలు వంటి ప్రధానాంశాలు ఈ చర్చల్లో ఉంటాయని వివరించారు.గౌర్ గోపాల్ దాస్ ఇచ్చే ప్రసంగంతో పాటు పలు స్ఫూర్తిదాయక, పారిశ్రామిక సెషన్లు కూడా ఈ కార్యక్రమంలో భాగమన్నారు.ఈ సందర్భంగా టీపీఎంఏ కార్యదర్శి ఆశిష్ జైన్ భన్సాలీ మాట్లాడుతూ టీపీఎంఏ మాజీ అధ్యక్షుడు కిషన్ సింగ్ ఎఫ్‌పీటీఏ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనుండటం ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన తిరుమల బాలాజీ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ టీ కిషన్ సింగ్ ఎఫ్‌పీటీఏ నామినీ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీసీ లిమిటెడ్ (పీఎస్‌పీడీ) సీఈఓ రాజేష్ పొన్నూరు, విశిష్ట అతిథులుగా ఐపీఎంఏ ప్రెసిడెంట్ ఉ నైనీ పేపర్స్ లిమిటెడ్ సీఎండీ పవన్ అగర్వాల్, జేకే పేపర్ లిమిటెడ్ ప్రెసిడెంట్ ఉ డైరెక్టర్ ఏఎస్ మెహతా,ఇమామి పేపర్ మిల్స్ లిమిటెడ్ సీఈఓ ఉ హోల్-టైమ్ డైరెక్టర్ సుశీల్ కుమార్ ఖేతాన్ విచ్చేశారు. ఎఫ్‌పీటీఏ అధ్యక్షుడు రాజేష్ జైన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎఫ్‌పీటీఏ ప్రెసిడెంట్ నామినీ టీ కిషన్ సింగ్, టీపీఎంఏ అధ్యక్షుడు అభిషేక్ విజయ్‌వర్గీయ, కార్యదర్శి ఆశిష్ జైన్ భన్సాలీ తదితరులు పాల్గొన్నారు.

# దూలపల్లిలో భూ వివాదం.. పోలీసులకు ఫిర్యాదు



**దూలపల్లి అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి )** దూలపల్లి పరిధిలోని సర్వే నంబర్లు 86, 87లో భూమికి సంబంధించి వివాదం చోటుచేసుకుంది. తనకు చెందిన భూమిని గడ్డం ప్రసన్నకుమార్ కబ్జా చేశారని ఆరోపిస్తూ బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

తన భూమిని ఆక్రమించారంటూ ఫిర్యాదులో పేర్కొన్న ఆయన, ఈ విషయంపై పోలీసులు వెంటనే స్పందించి విచారణ చేపట్టి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. భూమికి సంబంధించిన పత్రాలను పరిశీలించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# గొల్లపల్లిలో నేటి ఓబిసి సింహ గర్జన కు భారీగా తరలిరండి

## రంగారెడ్డి జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ పిలుపు

**అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 03(ప్రజాజ్యోతి):** ఓబీసీల హక్కుల సాధన, సామాజిక న్యాయం, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో శంషాబాద్ మండలం గొల్లపల్లిలో ఆదివారం నిర్వహించనున్న ఓబీసీ సింహగర్జన మహాసభను విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు, పీసీసీ ఓబీసీ చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఈ మహాసభను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఓబీసీల హక్కుల సాధనే లక్ష్యం.దేశంలో సామాజిక సమతుల్యతను కాపాడుతూ, బహుజనులకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, సముచిత ప్రాతినిధ్యం కల్పించడమే ఓబీసీ సింహగర్జన ప్రధాన ఉద్దేశమని మంగమ్మ శివకుమార్ పేర్కొన్నారు. "జిస్కీ జిత్నీ సంఖ్యా, ఉత్నీ హిస్సేదారీ" (ఎవరి జనాభా ఎంతైతే వారికి అంత వాటా) అనే నినాదానికి అనుగుణంగా ఓబీసీలకు అన్ని రంగాల్లో తగిన ప్రాధాన్యత కల్పించేందుకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని, బహుజనుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ముఖ్య నేతల హాజరు.. భారీగా తరలిరావాలి.నేడు మధ్యాహ్నం 3 గంటలకు గొల్లపల్లిలో నిర్వహించనున్న ఈ మహాసభకు ఏఐసీసీ ఓబీసీ చైర్మన్ డాక్టర్ అనిల్ జైహింద్ యాదవ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐపీసీ చైర్మన్ మధు యాస్కీ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ఏఐసీసీ ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ కోఆర్డినేటర్ కొప్పుల రాజు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రముఖ నాయకులు పాల్గొననున్నారని వెల్లడించారు.ఈ నేపథ్యంలో ఓబీసీ సోదరులు, యువత, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని కొత్త కుర్మ మంగమ్మ



శివకుమార్ విజ్ఞప్తి చేశారు. ఓబీసీల హక్కుల సాధన కోసం ఐక్యతను చాటి, సామాజిక న్యాయ సాధన దిశగా తమ మద్దతును తెలియజేయాలని కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ కోరారు.

# రామన్నగూడకు నిరంతర విద్యుత్

## కోతలు లేకుండా సరఫరా చేస్తాం
## ఎమ్మెల్యే కాలే యాదయ్య
## రెండు 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ల ప్రారంభం

**చేవెళ్ల అక్టోబర్ 03(ప్రజా జ్యోతి):** రామన్నగూడలో విద్యుత్ సరఫరా సమస్యలకు పరిష్కారం లభించింది. చేవెళ్ల మున్సిపాలిటీ 10వ వార్డులో విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని పెంచేందుకు ఏర్పాటు చేసిన రెండు 63 కేవీ సామర్థ్యం గల నూతన ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులోకి వచ్చాయి. ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్, స్థానిక కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్, కోఆప్షన్ సభ్యురాలు నడిమోల్ల లావణ్య శంకర్‌తో కలిసి శనివారం ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించారు. వీటి ఏర్పాటుతో రామన్నగూడలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గి, ప్రజలకు మెరుగైన సేవలు అందనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యమన్నారు. కరెంటు కోతల విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రామన్నగూడలో



విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, మూడవత్ కృష్ణ నాయక్, తాళ్లపల్లి నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బి.రాములు, పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, కో



ఆప్షన్ సభ్యులు చాన్ పాషా, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, కేసారం శ్రీనివాస్, జాంగిర్, మండల అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, పెద్దోళ్ల గోపాల్, నడిమొల్ల మహేందర్, కరికే మల్లేష్, జైపాల్, శ్రీశైలం, ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ డైరెక్టర్ బుర్ల మహేష్, విద్యుత్ శాఖ అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**ఖాదీ చీరల్లో 125 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సందడి.. చరకాల ప్రదర్శనతో గాంధీజీ ఆశయాలకు ఘన నివాళి**

**ఎల్బీ స్టేడియంలో అంగరంగ వైభవంగా 157వ గాంధీ జయంతి ఉత్సవాలు**

**అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** జాతిపిత మహాత్మా గాంధీజీ ఆశయాలను, అహింసా సిద్ధాంతాలను, స్వదేశీ ఉద్యమ స్ఫూర్తిని నేటి యువతకు చాటిచెప్పేలా హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన 157వ గాంధీ జయంతి ఉత్సవాల్లో మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ వేడుకల్లో టీపీసీసీ, గాంధీ జ్ఞాన్ సంస్థాన్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ కార్యక్రమాల్లో కళాశాలకు చెందిన 125 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమదైన ప్రత్యేకతను చాటుకున్నారు. ముఖ్యంగా గాంధీజీ సిద్ధాంతాలకు ప్రతీకగా నిలిచే ఖాదీ వస్త్రాలను ధరించి, చరకాల ప్రదర్శనలో పాల్గొనడం వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సంగి రమేశ్ ఆదేశాల మేరకు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ జహీదా బేగం ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రత్యేకంగా సిద్ధమై ఈ వేడుకల్లో భాగస్వాములయ్యారు. గాంధీజీ స్వదేశీ ఉద్యమానికి ప్రతీకగా నిలిచే ఖాదీ చీరలను ధరించి, సంప్రదాయ చరకాలను ప్రదర్శిస్తూ విద్యార్థినులు ప్రదర్శించిన ఉత్సాహం, క్రమశిక్షణ



అందరినీ ఆకట్టుకున్నాయి. గాంధీజీ జీవన విధానం, స్వదేశీ వస్తువుల వినియోగం, స్వావలంబన, సత్యం, అహింస వంటి విలువలను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శనలో పాల్గొని గాంధీజీకి ఘన నివాళులర్పించారు.

**వేడుకల్లో విశేషంగా బాల గాంధీల వేషధారణ..**

ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన గాంధీ జయంతి ఉత్సవాలు వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థుల ప్రదర్శనలతో సందడిగా సాగాయి. ఈ సందర్భంగా 1,157 మంది చిన్నారులు గాంధీజీ వేషధారణలో పాల్గొనడం, 1,157 చరకాలతో నిర్వహించిన ప్రత్యేక ప్రదర్శన వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చాయి. వివిధ డిగ్రీ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రత్యేక ఖాదీ వస్త్రాలు ధరించి చరకాల ప్రదర్శనలో పాల్గొనగా, మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ ప్రత్యేక వేషధారణ, సమన్వయం, క్రమశిక్షణతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఒక అడుగు ఎత్తయిన గాంధీజీ విగ్రహాలు, బాల గాంధీల వేషధారణ, చరకాల ప్రదర్శనలు, విద్యార్థుల భారీ భాగస్వామ్యం ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**గాంధీజీ ఆశయాలపై విద్యార్థుల్లో చైతన్యం..**

ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో



పాటు పలువురు మంత్రులు, ప్రముఖులు హాజరయ్యారు. వివిధ విద్యాసంస్థల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు. కేవలం వేడుకలకే పరిమితం కాకుండా గాంధీజీ అనుసరించిన సత్యం, అహింస, స్వదేశీ, స్వావలంబన వంటి విలువలను యువతలో పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల భాగస్వామ్యం విశేషంగా నిలిచింది.

ఖాదీ చీరలతో చరకాల ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు గాంధీజీ స్వదేశీ ఉద్యమ ప్రాధాన్యతను చాటిచెప్పడంతో పాటు, జాతీయ భావాలను, సామాజిక బాధ్యతను ప్రతిబింబించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సంగి రమేశ్ ప్రోత్సాహం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ జహీదా బేగం నేతృత్వంలో 125 మంది వాలంటీర్లు సమష్టిగా పాల్గొని కళాశాల ప్రత్యేకతను చాటడం విద్యార్థులు, అధ్యాపకుల్లో ఆనందాన్ని నింపింది. గాంధీజీ ఆశయాలను ఆచరణలోకి తీసుకువచ్చేలా యువతలో చైతన్యం నింపిన ఈ వేడుకల్లో మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రదర్శన ప్రత్యేక గుర్తింపు పొందింది.

# న్యూ సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో జీవశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సెమినార్

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 3(ప్రజా జ్యోతి )** చింతల్ :న్యూ సిద్ధార్థ డిగ్రీ కళాశాల జీవశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "తరగతి గదికి అతీతంగా జీవశాస్త్రం: ఆధునిక పరికరాలు, అభివృద్ధి చెందుతున్న ధోరణులు ఒ ఉద్యోగ అవకాశాలు" అనే అంశంపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఉదయం 10:15 గంటలకు విద్యార్థులకు స్వాగతంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం ఆధునిక ప్రయోగశాల పరికరాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించి, జీవశాస్త్ర రంగంలో ఉపయోగించే సాంకేతిక పరికరాల గురించి విద్యార్థులకు వివరించారు. తరువాత కళాశాల ప్రయోగశాలలను సందర్శించే అవకాశం కల్పించి, పరికరాల వినియోగాన్ని ప్రత్యక్షంగా చూపించారు. విరామం అనంతరం జీవశాస్త్రంలో ఉన్నత విద్య, పరిశోధన మరియు ఉద్యోగ అవకాశాలపై నిపుణులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. అలాగే పోటీ పరీక్షలపై అవగాహన కల్పించి, భవిష్యత్తు కెరీర్‌కు సంబంధించిన సూచనలు అందించారు.



కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా, పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుని ప్రస్తుత విద్యార్థులను ప్రోత్సహించారు. చివరగా అతిథుల సన్మానం మరియు ముగింపు ప్రసంగంతో సెమినార్ విజయవంతంగా ముగిసింది.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు మరియు అతిథులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జీవశాస్త్ర రంగంలో ఆధునిక సాంకేతికత, పరిశోధన అవకాశాలు మరియు ఉపాధి మార్గాలపై విద్యార్థులకు ఈ సెమినార్ ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# చిన్నారులకు పోషకాహారం అందించాలి

## కౌన్సిలర్ ఫైండ్ల మధుసూదన్‌రెడ్డి
## అంగన్వాడీలో అన్నప్రాశన





**చేవెళ్ల అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు ఇబ్రహీంపల్లి అంగన్వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ ఫైండ్ల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంగన్వాడీ చిన్నారులకు అన్నప్రాశన చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. గర్భిణులు, చిన్నారులకు పోషకాహారం అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషక పదార్థాలను అర్హులైన ప్రతి గర్భిణి, చిన్నారికి తప్పకుండా అందేలా చూడాలని అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలకు సూచించారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రాజమణి, ఆశా కార్యకర్త అరుణ, వార్డు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామములో కూచిపూడి నృత్య ప్రదర్శన






**శేరిలింగంపల్లి,అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):**శిల్పారామం మాదాపూర్ లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2026 సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం బెంగళూరు నుండి విచ్చేసిన శ్వేతా ప్రసన్న కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.తరువాత కూంరి గడ్డం వైష్ణవి కుమారి షర్మిల శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మూషిక వాహన, ఝుమ్ ఝుమ్ తనను,గణేశా పంచరత్న, కృష్ణ శబ్దం, జతిస్వరం,రాగేశ్వరి తిల్లాన, హనుమాన్ చాలీసా,రామదాసు కీర్తన అంశాలను కళాకారులూ కుసుమ, హరిణి, షనాయా, చారిత్రిక, చైత్విక, చిన్మయి, శ్రీనిజ, శ్రీనిధి, ధనుశ్రీ, శాన్వి, ఆకృతి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# సేవా సంకల్ప అభియాన్ లో భాగంలో



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 3(ప్రజా జ్యోతి )** మల్కాజ్గిరి నియోజకవర్గం లోని తుర్కపల్లి డివిజన్లో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ కరుణశ్రీ ఆధ్వర్యంలో అప్పర్ ప్రైమర్ స్కూల్లో ఉన్న విద్యార్థులకు బుక్స్ పెన్నులు పెన్సిల్లు ఇచ్చే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు జె కె శేఖర్ యాదవ్ పాల్గొని పిల్లలకు బుక్స్ మరియు పెన్ను పెన్సిల్లు రబ్బరులు పంపిణీ చేసినారు మరియు అనురాధ దేవి గార్లు స్కూలుకు ఐదు కుర్చీలు డొనేషన్ ఇచ్చారు. శేఖర్ యాదవ్ మాట్లాడుతూ మోది 25 సంవత్సరాల సుపరిపాలనలో భాగంగా పేద విద్యార్థులకు బుక్స్ మరియు పిల్లల అందించడం చాలా గొప్ప విషయమని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి యొక్క సమస్యలను పరిష్కరించడానికి ముందుండాలని మోడీ గారి యొక్క ఆశయాలను ప్రజల్లోకి తీసుకెల్లలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాస్ విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శి సతీష్ గౌడ్ కార్యదర్శులు వెంకటేశ్వర్లు శ్రీధర్ వర్మ వసుంధర, రమేష్ యాదవ్ వినోద్ కంచి శివ, ఉదయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా పెరుమాళ్ళ రాజు నియామకం



**తలకొండపల్లి,అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి)** నాగర్ కర్నూలు జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులుగా పెరుమాళ్ళ రాజు నియమితులయ్యారు.ఈ మేరకు బిజెపి రాష్ట్ర నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా పెరుమాళ్ళ రాజు మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన తల్లోజు ఆచారికి మరియు పార్టీ పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ అప్పగించిన ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ,దళిత మోర్చా బలోపేతానికి మరియు పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.పార్టీ నాయకులు,కార్యకర్తల సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ముందుకు సాగుతానని,తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# సంతోషీమాత ఆలయ ఘటనపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం

## ఆలయాల భద్రతను గాలికొదిలేస్తే ఎలా..? బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 03(ప్రజాజ్యోతి)** నగరంలోని ప్రసిద్ధ సంతోషీమాత ఆలయంలో అమ్మవారి విగ్రహంపై దాడి జరిగిన ఘటనపై ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారి విగ్రహంపై దాడికి పాల్పడటం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ఆలయాల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సంతోషీమాత ఆలయంలో జరిగిన ఘటన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయంలోకి ఓ వ్యక్తి ప్రవేశించి అమ్మవారి విగ్రహంపై దాడికి పాల్పడిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో నమోదైనట్లు తెలిపారు. ఈ ఘటన వెనుక ఉన్న అసలు కారణాలను పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేసి వెలికితీయాలని డిమాండ్ చేశారు.

**వరుస ఘటనలపై సమగ్ర విచారణ జరపాలి**

హైదరాబాద్ నగరంలో గతంలో ముత్యాలమ్మ, చిట్టిముత్యాలమ్మ ఆలయాలతో పాటు తాజాగా సంతోషీమాత ఆలయానికి సంబంధించిన ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఆలయాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆలయాల వద్ద సీసీటీవీ నిఘాను పటిష్ఠం చేయడంతో పాటు, ముఖ్యంగా అమ్మవారి ఆలయాల వద్ద నిరంతర భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

**దోషులను కఠినంగా శిక్షించాలి**

సంతోషీమాత ఆలయ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని, కేవలం ఘటన జరిగిన తర్వాత స్పందించడమే కాకుండా ఆలయాల రక్షణకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు. ప్రజల మనోభావాలకు సంబంధించిన ఆలయాల భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ముద్ద కళ్యాణ్, చంద్రశేఖర్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యల పరిష్కారమే లక్ష్యం

## రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు కొండం ఆంజనేయులు ముదిరాజ్




BHARATIYA JANATA KISAN MORCHA
Telangana
Sri Kondam Anjaneyulu
2-34,Girmapur Village
Medchal mandal
Medchal Malkajgiri District
9866044864.

**మేడ్చల్, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడిగా కొండం ఆంజనేయులు ముదిరాజ్ నియమితులయ్యారు. రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు బస్వాపురం లక్ష్మీ నర్సయ్య జారీ చేసిన నియామక పత్రాన్ని బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు కొంపల్లి మోహన్ రెడ్డి శనివారం ఆయనకు అందజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఆంజనేయులు నియామక పత్రాన్ని స్వీకరించారు. గ్రామస్థాయి కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆంజనేయులు ముదిరాజ్ అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయి బాధ్యతలు చేపట్టారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా ప్రారంభమైన ఆయన ప్రస్థానం యువ మోర్చా మండల కార్యదర్శి, జిల్లా కార్యదర్శి బాధ్యతల వరకు సాగింది. 2020 నుంచి 2024 వరకు మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ప్రజా సమస్యలపై పలు కార్యక్రమాలు, పోరాటాలు నిర్వహించడంతో పాటు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేశారు. గిర్మాపూర్ ప్రాంతంలో రైతు సహకార సంఘం డైరెక్టర్ల ఎన్నికలు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. వార్డు సభ్యులు, ఉప సర్పంచ్, కౌన్సిలర్ ఎన్నికల్లో పార్టీ తరఫున సమన్వయం, ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. మేడ్చల్‌తో పాటు ఇతర ప్రాంతాల్లోనూ పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచారాల్లో చురుకుగా పాల్గొంటూ తనదైన ముద్ర వేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు అప్పగించిన బస్వాపురం లక్ష్మీ నర్సయ్యకు, తన రాజకీయ ప్రస్థానంలో ప్రోత్సాహం అందించిన కొంపల్లి మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను పదవిగా కాకుండా రైతాంగానికి సేవ చేసే అవకాశంగా భావిస్తున్నానన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యవసాయ రంగానికి సంబంధించిన కార్యక్రమాలను చేరువ చేయడంతో పాటు రైతుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. రైతాంగాన్ని సంఘటితం చేసి కిసాన్ మోర్చాను మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

# నేడు మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు

## సేవా కార్యక్రమాలే లక్ష్యంగా గ్యారాల శ్రీనివాస్ గౌడ్ ప్రస్థానం

## పేదింటి ఆడబిడ్డల వివాహాలకు,వైద్య ఖర్చులకు జీఎస్ సేవా సమితి ద్వారా ఆర్థిక సాయం



**అబ్దుల్లాపూర్‌మెట్టు, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** ప్రజాప్రతినిధిగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ.. సేవా సమితి ద్వారా నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ.. ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ అండగా నిలుస్తున్న పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, జీఎస్ సేవా సమితి చైర్మన్, యువ నాయకుడు గ్యారాల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు నేడు పసుమాములలోని స్వర్ణ మహల్‌లో ఘనంగా నిర్వహించనున్నారు.ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం**

పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా పనిచేసిన సమయంలో తన పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన ముద్ర వేసుకున్నారు. ప్రజల అవసరాలను తెలుసుకుంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలను నిర్వహిస్తూనే, సామాజిక సేవా కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

**జీఎస్ సేవా సమితితో నిరుపేద కుటుంబాలకు చేయూత**

ఆర్థిక ఇబ్బందులతో ఆడపిల్లల వివాహాలు చేయలేక సతమతమవుతున్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో జీఎస్ సేవా సమితిని స్థాపించి పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆడపిల్లల వివాహాల సందర్భంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తల్లిదండ్రులకు కుటుంబ సభ్యుడిగా అండగా నిలుస్తూ,వివాహ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందిస్తున్నారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో వైద్య ఖర్చులు భరించలేని నిరుపేద రోగులకు సైతం జీఎస్ సేవా సమితి ద్వారా ఆర్థిక తోడ్పాటును అందిస్తూ బాధిత కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నారు.

**ఆపదలో నేనున్నానంటూ.. నిరుపేదలకు భరోసా**

అర్ధరాత్రి వేళల్లోనూ ఆపదలో ఉన్నవారు సహాయం కోసం ఆశ్రయిస్తే స్పందిస్తూ, తన వంతు సాయం అందించేందుకు ముందుంటారనే గుర్తింపు గ్యారాల శ్రీనివాస్ గౌడ్‌కు ఉంది. రాజకీయాలకు అతీతంగా సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువవుతూ, నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు.ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలవాలనే లక్ష్యంతో చేపడుతున్న సేవా కార్యక్రమాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

**మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలి**

ప్రజాసేవను నిరంతర కార్యక్రమంగా కొనసాగిస్తూ, నిరుపేదల సంక్షేమానికి మరింత కృషి చేయాలని గ్యారాల శ్రీనివాస్ గౌడ్‌ను అభిమానులు, శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షిస్తున్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందే

## 17వ రోజుకు చేరిన తెలంగాణ ఉద్యమకారుల రిలే దీక్షలు



**అల్వాల్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 17వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.ఈరోజు జరిగిన దీక్ష కార్యక్రమానికి మాజీ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉద్యమకారులకు సంఘీభావం తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన కోరారు.17వ రోజు రిలే నిరాహార దీక్షలో పి. ముత్యాలు, గోపు లక్ష్మణ్ కూర్చున్నారు. వారికి సంఘీభావంగా పటోళ్ల సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, దయాకర్, సంతోష్, డోలి సుధీర్, సుకుమార్, మల్లేష్, సంగమేశ్వర్, మురళి, రామయ్య, నగేష్, రవి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఇకపై జాప్యం చేయరాదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# బతుకమ్మ కోసం చెరువు వద్ద మెట్లు నిర్మించిన గట్టుఇప్పలపల్లి సర్పంచ్





**తలకొండపల్లి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి)** ఆడబిడ్డలు తొమ్మిది రోజులు ఎంతో భక్తితో,ప్రేమతో పేర్చిన బతుకమ్మను చివరి రోజున గంగమ్మ ఒడిలోకి సాగనంపేటప్పుడు పడే ఇబ్బందులను గట్టు ఇప్పలపల్లి సర్పంచ్ గమనించారు.ప్రతి ఏటా బతుకమ్మ పండుగ వచ్చిందంటే తమ అక్కా,చెల్లెళ్లు ఎంతో ఇష్టంగా గౌరమ్మను తయారు చేస్తారని,కానీ ఆ గౌరమ్మను చెరువులో నిమజ్జనం చేయడానికి మహిళలు ఎంతో ఇబ్బంది పడతారని గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్ గుర్తు చేశారు.తాము పేర్చిన బతుకమ్మను తమ చేతులతోనే గంగమ్మకు అప్పగించాలనే మహిళా తల్లుల చిన్న కోరికను నెరవేర్చాలని ఆయన సంకల్పించారు.అందులో భాగంగానే ఈ సంవత్సరం ఊర చెరువు వద్ద మహిళల కోసం ప్రత్యేకంగా మెట్లను శనివారం నిర్మించారు.చెరువు కట్ట నుంచి నీటి వరకు సులభంగా వెళ్లి వచ్చేలా పటిష్టమైన మెట్లు కట్టించారు.మహిళలు బతుకమ్మను తీసుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా,భయం లేకుండా నేరుగా చెరువులోకి వెళ్లి గౌరమ్మను గంగమ్మ ఒడిలోకి చేర్చేలా ఈ ఏర్పాట్లు చేశారు.ఆడబిడ్డల పండుగకు ఆత్మగౌరవాన్ని జోడించిన సర్పంచ్ ఆలోచన పట్ల గ్రామ మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇది కేవలం మెట్ల నిర్మాణం మాత్రమే కాదు,మహిళల పట్ల గౌరవానికి నిదర్శనమని గ్రామస్తులు కొనియాడుతున్నారు.బతుకమ్మ పండుగను మరింత ఘనంగా ఈ సంవత్సరం నిర్వహించుకునేందుకు గ్రామ పంచాయతీ తరఫున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత విజయ్,వార్డు సభ్యులు రాజశేఖర్,రేణు రెడ్డి,మేస్త్రీలు నరసింహ,జీవా,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వెల్జాల్ గ్రామానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రాక



**తలకొండపల్లి,అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామానికి నేడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రానున్నారు.గ్రామంలో నూతనంగా నిర్మించిన అబ్బాస్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవంతో పాటు,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు.ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,డీసీసీ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ నాయకులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు,సర్పంచులు,ఉప సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,మండల పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మాజీ ఎంపీటీసీ జి.శ్రీనివాసమూర్తి కోరారు.

# ఛలో ఓబీసీ సింహ గర్జన సభకు తరలిరండి

## కాంగ్రెస్ పార్టీ తలకొండపల్లి మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి



**తలకొండపల్లి,అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి)** కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి పిలుపు మేరకు ఓబీసీ సింహ గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు.నేడు ఆదివారం మధ్యాహ్నం 3:00 గంటలకు శంషాబాద్ లోని గొల్లపల్లిలో టీపీసీసీ ఓబీసీ చైర్మన్,షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓబీసీ సింహ గర్జన సభకు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేయుచున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.కావున తలకొండపల్లి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు,ఎన్ఎస్యూఐ,యూత్ కాంగ్రెస్,ఓబీసీ సోదర,సోదరీమణులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# స్పష్టమైన హామీ ఇచ్చేలా కలెక్టర్ ఆర్డీవో దిగిరావాలి

భూ సేకరణలో అవకతవకలపై రైతుల తీవ్ర ఆందోళన
తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన రైతులు
స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో రోడ్డుపై బైఠాయింపు
రికార్డుల నమోదులో అక్రమాలకు పాల్పడ్డారని ఆగ్రహం
నోటీసులు లేకుండా ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారు
రాస్తారోకోతో వాహనాలను స్తంభింప చేసిన రైతులు
అర్హులైన రైతులందరికీ తప్పకుండా న్యాయం చేస్తాం
తహసిల్దార్ అయ్యప్ప






**యాచారం, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** అధికారుల ద్వారా స్పష్టమైన హామీ రాకపోవడంతోనే సాగర్ రహదారిపై రాస్తారోకో కు దిగామని రైతులు మండిపడ్డారు. మొండిగౌరెల్లిలో రెవెన్యూ అధికారులు చేపట్టిన భూసేకరణలో లోపాలు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ తహసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం రైతులంతా మూకుమ్మడిగా ఆందోళనకు దిగారు. భూ సేకరణలో అధికారులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్లే ఈ అవకతవకలకు దారితీసాయని తద్వారా అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. సర్వే నెంబర్లు 19, 68, 127 లలో భూ సేకరణలో ఏకపక్షంగా వ్యవహరించారని దీనిని ఖండిస్తున్నామని రైతులంతా నిప్పులు చెరిగారు. అధికారుల నుంచి స్పష్టమైన ఏ హామీ రాకపోవడంతో నేరుగా సాగర్ రహదారిపై బైఠాయించి అధికారుల వైఖరి నశించాలని రాస్తారోకో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతు ప్రతినిధులు మాట్లాడుతూ.. ఏళ్ల తరబడిగా భూములు నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నామని పరిహారం చెల్లింపులో అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆక్రోషించారు. రైతుల సమస్యలపై కలెక్టర్ ఆర్డీవో స్వయంగా దిగి రావాలని స్పష్టమైన హామీ ఇచ్చేవరకు రాస్తారోకో వదల బోమన్నారు. రాస్తారోకోతో వాహనాలన్నీ ఎక్కడికక్కడే స్తంభించిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు రైతులకు నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. అధికారం యంత్రాంగం దిగివచ్చే తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**అర్హులైన రైతులందరికీ న్యాయం చేస్తాం: తహసిల్దార్**

జాబితాలో పేర్లు నమోదు కాని రైతులంతా ఆధారాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని తహసిల్దార్ అయ్యప్ప చెప్పారు. స్థానికేతర రైతులు ఎవరైనా ఉంటే వారి వివరాలు అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు. అర్హులైన రైతుల వివరాలు పరిశీలించి తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# ఆర్టీసీ కార్మికుల హక్కులకు అండగా ఉంటాం

ఉద్యోగ భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం
మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, డీసీసీ అధ్యక్షుడు వజ్రెష్ యాదవ్
హాకింపేట్ లో టిడబ్ల్యూయూ యూనియన్ వర్కర్స్ అభ్యర్థులకు మద్దతుగా కాంగ్రెస్ ప్రచారం



**శామీర్ పేట్,అక్టోబర్ 03,(ప్రజాజ్యోతి)** ఆర్టీసీ కార్మికుల హక్కులను కాపాడడంతో పాటు ఉద్యోగ భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హాకింపేట్ ఆర్టీసీ డిపో వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికుల సమస్యలు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు వారు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత, మెరుగైన పని పరిస్థితుల కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్టీసీ సంస్థను బలోపేతం చేయడంతో పాటు కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. అక్టోబర్ 9న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ వర్కర్స్ యూనియన్ (టిడబ్ల్యూయూ) అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.

**డిపో గౌరవ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ......**

కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.మహిపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్. నాగరాజు, హకీంపేట్ డిపో అధ్యక్షుడు తులసి రామ్, సెక్రెటరీ పవన్, మాజీ అధ్యక్షుడు వైయస్ గౌడ్, మాజీ ఎంపిటిసి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు ఎద్దు నాగేష్ యాదవ్,కిషోర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్టీసీ యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హస్తాల వీరభద్ర స్వామి ఆలయ భూముల ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి

చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి
చింతల్‌మెట్‌లో ఉన్న హస్తాల వీరభద్ర స్వామి ఆలయానికి సంబంధించిన భూమిని పరిశీలించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి
అక్రమ నిర్మాణాలను తొలగించాలని పోలీస్ కమిషనర్‌కు ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి





**రాజేంద్రనగర్, అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి)** హస్తాల వీరభద్ర స్వామి ఆలయ భూముల ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఉప్పరిపల్లి గ్రామ పరిధిలోని చింతల్‌మెట్‌లో ఉన్న హస్తాల వీరభద్ర స్వామి ఆలయానికి చెందిన సుమారు 4 ఎకరాల భూమి ఆక్రమణకు గురైందని, పలుమార్లు ఈ యొక్క విషయంపై అధికారులకు పలుమార్లు విన్నపించిన తీరు మారకపోవడంతో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఈ యొక్క విషయాన్ని చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి తెలియజేయడంతో శనివారం బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ తో కలిసి స్థానిక నాయకులతో చెవిలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అక్కడికి చేరుకొని ఆ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో పాటు ఆలయ పుష్కరిణి మధ్యలో గోడ నిర్మించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయానికి చెందిన భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టడం, పవిత్రమైన ఆలయ పుష్కరిణి మధ్యలో గోడ నిర్మించడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తో ఫోన్‌లో మాట్లాడిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆలయ భూముల ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపి, చట్ట ప్రకారం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలయ భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించి, ఆక్రమణకు గురైన భూములను తిరిగి ఆలయానికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా నాయకులు శ్రీధర్, కొమురయ్య,బొక్క బాల్ రెడ్డి, మల్లేష్ యాదవ్ , దీపక్ యాదవ్, కిట్టు గౌడ్, వంశి యాదవ్, సులిగి వెంకటేష్, అమర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సందీప్ గౌడ్, రమణ రాజు గౌడ్, నర్సింగ్ ,మహేందర్ గౌడ్, సిద్దేశ్వర, శ్రీకాంత్ రెడ్డి, సందీప్ ముదిరాజ్, ఉదయ్ కుమార్, బాబురావు, విటల్, శ్రీను, రాజు, ఉమేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, బజరంగ్ దళ్ నాయకులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ రికార్డుల తారుమారు అవాస్తవం

తహసిల్దార్ అయ్యప్ప
కోర్టు ఆదేశాలు న్యాయ ప్రక్రియలోనే రిజిస్ట్రేషన్
స్వీకరించిన నిబంధనల పత్రం ప్రకారమే రిజిస్ట్రేషన్
విలేకరులతో సమావేశం నిర్వహించిన తహసిల్దార్




**యాచారం, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** తహసీల్దార్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది రెవెన్యూ రికార్డులను తారుమారు చేయలేదన్న వార్తలు అవాస్తవమని తహసిల్దార్ అయ్యప్ప స్పష్టం చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో శనివారం అయ్యప్ప విలేకరుల సమావేశం నిర్వహించారు. అయ్యప్ప మాట్లాడుతూ.. నందివనపర్తిలోసర్వే నంబర్ 361/ఏ ఏ లో 5 ఎకరాల 11 గుంటల భూమి రిజిస్ట్రేషన్ విషయంలో రెవెన్యూ రికార్డులను తారుమారు చేశారు అనడం సత్యదూరం అన్నారు. కోర్టు ఆదేశాలతోనే భూమి రిజిస్ట్రేషన్ చేశామన్నారు. 2021లో దాఖలైన ఓఎస్ నం.547/2021 కేసులో ఇబ్రహీంపట్నం సీనియర్ సివిల్ జడ్జి 2022 జూలై 26న తీర్పు ఇచ్చారని తెలిపారు. అనంతరం ఈపి నం.18/2023లో భాగంగా 2025 ఏప్రిల్ 17న

కోర్టు నుంచి రిజిస్ట్రేషన్ కోసం సంబంధిత పత్రాలు పంపించారని పేర్కొన్నారు. కోర్టు ఆదేశాల అమలుకు సంబంధించి దాఖలైన రిట్ పిటిషన్ నం.35037/2025లో తెలంగాణ హైకోర్టు 2025 నవంబర్ 19న సంబంధిత పత్రాన్ని నిబంధనల ప్రకారం స్వీకరించి రిజిస్ట్రేషన్ చేసి విడుదల చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. కోర్టు ఆదేశాలు, న్యాయ ప్రక్రియలో భాగంగానే రిజిస్ట్రేషన్ జరిగిందని, తహసీల్దార్ లేదా రెవెన్యూ సిబ్బంది రికార్డులను తారుమారు చేసినట్లు వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని అయ్యప్ప స్పష్టం చేశారు.

# బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్‌కు అద్భుత స్పందన



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్--సీజన్ 2కు అద్భుత స్పందన లభించింది. ఎంట్రీల సమర్పణకు విధించిన గడువు అక్టోబర్ 2తో ముగియగా.. ఫిలిం మేకర్స్, ఇన్‌ఫ్లుయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్ల నుంచి 2,000కుపైగా ఎంట్రీలు అందాయి. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఎఫ్‌డీసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో ఎంట్రీలు రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఛాలెంజ్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ కొండా రాజు నేతృత్వంలోని యంగ్ ఫిలిం మేకర్స్ బృందాన్ని దిల్ రాజు అభినందించారు. తెలంగాణ యువతలో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసేందుకు బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ వేదికగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. యువ ఫిలిం మేకర్స్, ఇన్‌ఫ్లుయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్లు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావడం ఈ కార్యక్రమానికి లభించిన ఆదరణకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో రచ్చ రవి, సుజాత, అభినవ్,అనిల్, వినయ్,శివ కట్టా తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుకు నవంబర్ 06 వరకు గడువు

తలకొండపల్లి తహసీల్దార్ కే.రమేష్ కుమార్



**తలకొండపల్లి,అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** మహబూబ్ నగర్ -రంగారెడ్డి -హైదరాబాద్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవడానికి 06 నవంబర్ 2026 వరకు అవకాశం కల్పించినట్లు తలకొండపల్లి తహసీల్దార్ కే.రమేష్ కుమార్ శనివారం మీడియాతో తెలిపారు. అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఫారం-18లో దరఖాస్తును జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం లేదా కందుకూరు ఆర్డీవో కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ప్రస్తుత జాబితాలో పేరు ఉన్న వారు కూడా మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకోవడానికి భారతదేశ పౌరుడై ఉండాలి మరియు సంబంధిత నియోజకవర్గంలో సాధారణ నివాసి అయి ఉండాలని మరియు 01 నవంబర్ 2026 నాటికి కనీసం మూడు సంవత్సరాల ముందు దేశంలో ఏదైనా విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుయేట్ అయి ఉండాలి లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలని తహసీల్దార్ తెలిపారు.

# సబ్సిడీపై శనగ విత్తనాలు.. రైతులు సద్వినియోగం చేసుకోవాలి

యాసంగిలో తక్కువ నీటితో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి: ఏఓ విజయచంద్ర



షాబాద్, అక్టోబర్ 3 ( ప్రజాజ్యోతి ): మిషన్ ఫర్ ఆత్మనిర్భర్త ఇన్ పల్సెస్ (పీూచీూ)-2026--27 యాసంగి సీజన్‌లో భాగంగా శనగ చీదీవ+-452 రకం విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందుబాటులో ఉంచినట్లు షాబాద్ మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర తెలిపారు. శనగ విత్తనాలు అవసరమైన రైతులు తమ పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో షాబాద్ రైతు వేదికలో తమకు సంబంధించిన క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి సబ్సిడీపై విత్తనాలను పొందాలని సూచించారు.

**తక్కువ నీటితో ఆరుతడి పంటలకు ప్రాధాన్యం**

యాసంగి సీజన్‌లో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు ఎల్‌నినో ప్రభావం బలపడే అవకాశం ఉన్న నేపథ్యంలో సాగునీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని ఏఓ విజయచంద్ర సూచించారు. నీటి వనరులు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగు చేయకుండా, తక్కువ నీటితో సాగు చేసుకునే కుసుమ, శనగ, జొన్న, నువ్వులు తదితర ఆరుతడి పంటలను సాగు చేయాలని కోరారు. అలాగే రైతులు తమకు అందుబాటులో ఉన్న నీటి వనరులు, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సరైన పంటను ఎంపిక చేసుకోవాలని ఏ ఓ విజయచంద్ర సూచించారు.

# ఉప్పల్ మిని శిల్పరామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

అలరించిన కూచిపూడి నృత్యం




**ఉప్పల్,అక్టోబర్ 03,ప్రజాజ్యోతి:** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నాట్య వేదిక గురువు భార్గవి శనగల , కుమారి లహరి శనగల వారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. బొమ్మ బొమ్మ, శ్యామలే మీనాక్షి, మూషిక వాహన, రామచంద్రయ్య, స్వాగతం కృష్ణ, మహా గణపతిమ్, గరుడ గమన, భో శంభో, శ్రీ విఘ్న రాజాం భజే, అయిగిరి నందిని, శివ తాండవం, సీత కల్యాణ అంశాలను లాస్య, శాన్వి, రితిక, సంయుక్త, వేద్, హరిప్రియ, అనూష, తేజస్విని, త్రిశిక, మనోజ్ఞ, త్రిశిక, చంద్ర హారిక, నిశిత, జాహ్నవి, రిత్తన్యా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI

# అక్టోబర్ 5తో ముగియనున్న ఐపిఓ సబ్‌స్క్రిప్షన్



**సోమాజిగూడ,అక్టోబర్3(ప్రజాజ్యోతి)** : సంస్థలు వినియోగదారులతో సంభాషించడానికి బహుళ మార్గాలను ఎక్కువగా ఉపయోగిస్తున్నందున, కమ్యూనికేషన్స్ ప్లాట్‌ఫామ్ యాజ్ ఎ సర్వీస్ విభాగం సాంప్రదాయ టెక్స్ట్ మెసేజింగ్‌ను దాటి విస్తరిస్తోందని ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోవ్ సాఫ్ట్ లిమిటెడ్ వివిధ రకాల కమ్యూనికేషన్ మార్గాల ద్వారా ఈ రంగంలో పనిచేస్తోందని మరియు ఇప్పుడు తన ఎస్ఎంఈ ఐపిఓ ద్వారా మూలధనాన్ని సమీకరిస్తోందని అన్నారు. ఈ ఇష్యూ అక్టోబర్ 5న ముగియనుందని అన్నారు. డోవ్ సాఫ్ట్ ఎస్ఎంఎస్ ఆర్ సి ఎస్ , వాట్సాప్, వాయిస్, ఈమెయిల్ మరియు ఇతర డిజిటల్ మార్గాలలో పనిచేస్తూ, సంస్థలకు వినియోగదారులతో సంభాషించడానికి ఒక సమీకృత వేదికను అందిస్తోందన్నారు. ఈ కంపెనీ ప్లాట్‌ఫామ్, సంస్థలు ఒకే ఇంటర్‌ఫేస్ ద్వారా బహుళ కమ్యూనికేషన్ ఛానెళ్లను నిర్వహించడానికి వీలు కల్పిస్తుందన్నారు. డోవ్ సాఫ్ట్‌కు, ఈ ఛానెళ్లలోకి విస్తరించడం అనేది, సాంప్రదాయ మెసేజింగ్ సేవలకు మించి తన సేవలను విస్తరించే ప్రయత్నాన్ని సూచిస్తుందన్నారు. ఇది తన కమ్యూనికేషన్ టెక్నాలజీ సేవల ద్వారా సంస్థలకు మరియు ఓటిటి ప్లాట్‌ఫామ్‌లకు సేవలు అందిస్తుందన్నారు. డోవ్ సాఫ్ట్ ఈ మాధ్యమాలన్నింటినీ ఒకే ఇంటర్‌ఫేస్ ద్వారా ఏకం చేసే ఒక ఏకీకృత కమ్యూనికేషన్స్ ప్లాట్‌ఫారమ్‌ను అభివృద్ధి చేసిందన్నారు. విస్తృతమైన సిపాస్ మార్కెట్, వినియోగదారులతో సంభాషణల కోసం డిజిటల్ మాధ్యమాల వినియోగం పెరగడంతో ముడిపడి ఉందన్నారు. భారతదేశం మరియు అంతర్జాతీయ మార్కెట్లలో దాని కార్యకలాపాలు కూడా దాని ప్రస్తుత వ్యాపార విస్తరణలో భాగంగా ఉన్నాయన్నారు.

# ఆర్టీఐ చట్టం అమలుకు మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలి

ప్రభుత్వానికి ఆర్‌టీఐ రక్షక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపోలు లింగస్వామి విజ్ఞప్తిలిలి



**అబ్దుల్లాపూర్ మెట్టు,అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి:)** సమాచార హక్కు చట్టం-2005 అమలును మరింత పటిష్ఠం చేసి, ప్రజలకు చట్టంపై విస్తృత అవగాహన కల్పించేందుకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆర్‌టీఐ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని సీనియర్ జర్నలిస్ట్ ఆర్‌టీఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపోలు లింగస్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి రెండు దశాబ్దాలు పూర్తయినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు చట్టంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంలో ఆర్టీఐ చట్టం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది ఆర్టీఐ కార్యకర్తలు స్వచ్ఛందంగా పనిచేస్తున్నారని తెలిపారు. వారి సేవలను గుర్తించి జిల్లాల వారీగా ఏర్పాటు చేసే మానిటరింగ్ కమిటీల్లో ఆర్టీఐ కార్యకర్తలను సభ్యులుగా నియమిస్తే, క్షేత్రస్థాయిలో చట్టంపై అవగాహన మరింత విస్తృతం చేయవచ్చన్నారు.

అలాగే గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి అధికారులు, ప్రజలకు సమాచార హక్కు చట్టంపై సమగ్ర అవగాహన కల్పించాలని కోరారు. చట్టంలోని నిబంధనలు పకడ్బందీగా అమలయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని రాపోలు లింగస్వామి విజ్ఞప్తి చేశారు.

# కాళికామాత ఆలయ స్లాబ్ నిర్మాణానికి విరాళం



**తలకొండపల్లి,అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ కాళికామాత అమ్మవారి ఆలయ స్లాబ్ నిర్మాణానికి తమ వంతు సహాయంగా పోతుగంటి మహేష్ 5,000 రూపాయలను ఆలయ చైర్మన్ పెరుమాండ్ల జంగయ్యకు విరాళంగా అందజేశారు. అమ్మవారి ఆశీస్సులు వారికి,వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శనమోని పాండు,తిరుమణి రవి గౌడ్,దుర్గాపురం తిరుపతయ్య,దుగ్గపురం బాలకృష్ణ,నాయిని కుమార్,అశ్వ నరసింహ,బోల బాలయ్య,ఠాగూర్ నాయక్,తుమ్మ శీను,పోతుగంటి రమేష్,జహంగీర్,గణేష్,రాములు,నూకం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డులో విద్యుత్ షాక్‌తో శివ మృతి

బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి
ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,అక్టోబర్ 03, ప్రజా జ్యోతి** :కాప్రా సర్కిల్ పరిధిలోని సాజెట్ డంపింగ్ యార్డులో బిన్ బిన్ మెషిన్ వద్ద విద్యుత్ షాక్‌కు గురై శివ మృతి చెందిన ఘటనపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనకు నిరసనగా డంపింగ్ యార్డు వద్ద ధర్నా నిర్వహించి, శివ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డులోపనిచేస్తున్న కార్మికుల భద్రతకు తగిన చర్యలు తీసుకోక పోవడం వల్లే ఈ విషాద ఘటన చోటు చేసుకున్నట్లు ఆరోపిస్తూ, ఘటనకు దారితీసిన కారణాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఎమ్మెల్యే కోరారు. శివ కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం అందించాలని, కుటుంబంలో ఒకరికి తగిన ఉపాధి లేదా జీవనోపాధికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్, బిన్ బిన్ మెషిన్ నిర్వహణ సంస్థ ప్రతినిధులు, ఇతర బాధ్యుల పాత్రపై పూర్తిస్థాయి విచారణ జరిపి, తప్పిదాలు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని బండారి లక్ష్మారెడ్డి కోరారు. అలాగే డంపింగ్ యార్డులోని అన్ని యంత్రాలు, విద్యుత్ వ్యవస్థలు, వైరింగ్, ఎర్తింగ్, భద్రతా ప్రమాణాలను తక్షణమే పరిశీలించి, లోపాలను వెంటనే సరిచేయాలని సూచించారు. కార్మికుల భద్రతకు అవసర మైన రక్షణ పరికరాలు, భద్రతా చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. శివ కుటుంబానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది. రూ.50 లక్షల పరిహారం అందించడం తో పాటు కుటుంబానికి తగిన భరోసా కల్పించాలి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా చేస్తాం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్చరించారు. వారు చెత్త బంధు చేస్తామని చెప్పడం జరిగింది ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చెత్త బందు చేయొద్దని కోరారు ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా డంపింగ్ యార్డులలో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# సేవా సేతు అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,అక్టోబర్ 03, ప్రజా జ్యోతి :** ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజనలో భాగంగా నిర్వహిస్తున్న"సేవా సేతు అభియాన్" కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అక్టోబర్ 2 నుంచి 4వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్పై అవగాహన కల్పించడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, దరఖాస్తు ప్రక్రియ, రుణ సదుపాయం, సోలార్ వ్యవస్థ ఏర్పాటు విధానం తదితర అంశాలపై అధికారులు మరియు సిబ్బంది మార్గ దర్శకత్వం అందిస్తున్నారు మౌలాలి కరెంట్ ఆఫీస్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు ప్రజలు తమ వంతు సహకారం అందించవచ్చని తెలిపారు. ప్రతి ఇంటికీ సౌర విద్యుత్ అందుబాటు లోకి తీసుకురావాలనే లక్ష్యంతో చేపడుతున్న ఇలాంటి అవగాహన కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు."ప్రతి ఇల్లు సోలార్ వైపు అడుగు వేస్తే.. విద్యుత్ పొదుపుతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా బలమైన పునాది ఏర్పడుతుంది" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కొమరబండ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తాం... సర్పంచ్ పద్మ గోపాల్




**షాబాద్ అక్టోబర్ 3 ( ప్రజా జ్యోతి )** షాబాద్ మండల కేంద్రంలోని కొమరబండ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ పద్మ గోపాల్ మాట్లాడుతూ.... అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్ రెడ్డి, సుభాష్, వెంకటయ్య, గ్రామ పెద్దలు యువకులు మహిళ సభ్యులు అధికారులు , పాల్గొన్నారు .

# చిల్కానగర్ హిందూ, ముస్లిం గ్రేవ్ యార్డ్ లో నీ సీవరేజ్ పైప్ లైన్ ని పునరుద్ధరించండి

మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



**ఉప్పల్,అక్టోబర్ 03, ప్రజాజ్యోతి** :చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఈరోజు వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ ను ఉప్పల్ బగాయతులోని వారి కార్యాలయంలో కలిసి చిలికానగర్ డివిజన్లోని హిందూ,ముస్లిం గ్రేవ్ యార్డ్ లో నీ సీవరేజ్ పైప్ లైన్ డామేజ్ అయ్యి సివరేజ్ ఓవర్ ఫ్లో కావడం తో స్మశాన వాటికల ప్రాంగణమంతా బురద మయంగా మారిందని దానివల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని భయంకరమైన వాసన వల్ల విష జ్వరాలు వ్యాధులు వ్యాప్తించే ప్రమాదం ఉందని వెంటనే డామేజ్ అయిన విరిగిపోయిన సీవరేజ్ పైప్ లైన్ ని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని పంకజ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ వెంటనే జిఎం సంతోష కు ఫోన్ ద్వారా హిందూ, ముస్లిం గ్రేవ్ యార్డు లను సందర్శించి పైప్ లైన్ ని వెంటనే పునరుద్ధరించడానికి కావలసిన ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా ఆదేశించడం జరిగింది. వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశించిన పంకజ కు మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# బిఎన్ రెడ్డి నగర్‌లో రోడ్డు పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,అక్టోబర్ 03, ప్రజా జ్యోతి** :చర్లపల్లి డివిజన్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్‌లో జరుగుతున్న రోడ్డు అభివృద్ధి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు పనుల పురోగతిని సంబంధిత అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. బీఎన్ రెడ్డి నగర్‌లో రోడ్ల అభివృద్ధితో స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారుతాయని ఆయన తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, నియోజకవర్గంలో అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికలపై బీఆర్ఎస్ అవగాహన సమావేశం

చేవెళ్ల నియోజకవర్గ ముఖ్య నాయకులకు సమావేశం.. హాజరుకానున్న సబితా ఇంద్రారెడ్డి



**షాబాద్, అక్టోబర్ 2 ( ప్రజాజ్యోతి )** రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు తెలిపారు. అక్టోబర్ 4వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు మొయినాబాద్ మండలంలోని ఎంకేపల్లి గేట్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న మార్గంలో ఎడమవైపున ఉన్న పీవీ కన్వెన్షన్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాలకు సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించడంతో పాటు ఎన్నికల కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి, షాబాద్ మండల మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు నర్సింగ్‌రావు వెల్లడించారు. షాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అక్టోబర్ 10 వ తేదీనుండి 18 వరకు ఘనంగా బతుకమ్మ వేడుకలు

**బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై సి.ఎస్ సంజయ జాజు సమీక్ష**

**ఉప్పల్,అక్టోబర్ 03,ప్రజా జ్యోతి** :తెలంగాణా సంస్కృతీ ప్రత్యేకత గాంచిన బతుకమ్మ పూల పండగను ఈనెల 10 వ తేదీనుండి 18 వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వెల్లడించారు. ఈనెల 10 నుండి 18 వ తేదీ వరకు నిర్వహించే బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ ఈనెల 18 వ తేదీన సద్దుల బతుకమ్మ ను పురస్కరించుకొని ట్యాంక్ బండ్ పై వేలాది మంది మహిళలచే సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత వైభంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగాగల అమరవీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా వచ్చి ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే ప్రత్యేక వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు.

ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విధ్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, ట్యాంక్ బండ్ చిల్డ్రన్స్ పార్క్ లో ఉన్న బతుకమ్మ ఘాట్ తోపాటు నెక్లెస్ రోడ్డులో బతుకమ్మ ల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని హెచ్ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను సిఎస్ ఆదేశించారు. సాయంత్రం 5 నుండి రాత్రి 10 గంటల మధ్య ట్యాంకు బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నందున ట్రాఫిక్ డైవర్షన్, బారికేడింగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. అమరవీరుల స్మారక కేంద్రం నుండి ట్యాంక్ బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడింగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని సూచించారు. బతుకమ్మ జరిగే పది రోజుల పాటు రవీంద్ర భారతిలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తు న్నందున అక్కడ కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని టూరిజం కేంద్రాలు, ప్రముఖ ప్రాంతాల్లోనూ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు. బతుకమ్మ ఉత్సవాలను ప్రతిబింబించేలా ఈసారి ప్రత్యేక లోగోను రూపొందిస్తున్నామని వెల్లడించారు. డిసెంబర్ లో జరుగనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను కూడా ఈ లోగోలో తెలియచేసే విధంగా రూపొందించ నున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి వాణి ప్రసాద్, సీపీ



హైదరాబాద్ వీసీ సజ్జనార్, పంచాయితీ రాజ్ కమిషనర్ దివ్య, జిహెచ్ ఎం సి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, ఆర్టీసీ ఎం.డి. నాగిరెడ్డి, సీపీ మల్కాజిగిరి బి.సుమతి, జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్), హైదరాబాద్ జోయెల్ డేవిస్, స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ ముకుంద రెడ్డి, హార్టికల్చర్ కమిషనర్ షేక్ యాస్మీన్ బాషా, జలమందిలి అశోక్ రెడ్డి, టూరిజం డైరెక్టర్ రంజిత్ నాయక్, శిల్పారామం, సంస్కృతిక శాఖ డైరెక్టర్ ఎ. నర్సింహారెడ్డి, ప్రత్యేక అధికారి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో ఎస్సీ విభాగాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలి.

**జిల్లా ఆర్టీయే మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి.**
**పార్టీ బలోపేతానికి కృషి చేస్తా**
**నూతన అధ్యక్షుడు సందాని ఆనంద్**

**శామీర్‌పేట్ ,అక్టోబర్ 03,(ప్రజాజ్యోతి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శామీర్‌పేట 300వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడిగా బాబాగూడకు చెందిన సందాని ఆనంద్ నియమితులయ్యారు. ఈ మేరకు మేడ్చల్ --మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ కవాలి చంద్రయ్య, జిల్లా డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సందాని ఆనంద్, జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.......పార్టీ బలోపేతానికి సందాని ఆనంద్ చేస్తున్న



సేవలు, ఆయన నిబద్ధతను గుర్తించి కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఎస్సీ విభాగాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విధానాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. సందాని ఆనంద్ మాట్లాడుతూ.....తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌తో పాటు డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి, ఎస్సీ వర్గాల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైస్ గౌడ్, నాయకులు భరత్ కుమార్, నాగరాజు, వంగా నర్సింహారెడ్డి, కత్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్‌లో ఏసీపీ పి.కాశిరెడ్డికి రెండు స్వర్ణ పతకాలు..

**అభినందించిన పోలీస్ కమిషనర్ బి.సుమతి (ఐపీఎస్)**

**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో నిర్వహించిన 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026లో మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ అధికారులు బ్యాడ్మింటన్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. తమ క్రీడా నైపుణ్యంతో సత్తా చాటుతూ మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు.

**బ్యాడ్మింటన్‌లో పతకాలతో మెరిసిన అధికారులు**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో జరిగిన 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026లో భాగంగా నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీల్లో వనస్థలిపురం ఏసీపీ పల్లె.కాశిరెడ్డి రెండు స్వర్ణ పతకాలను కైవసం చేసుకుని తమ ప్రతిభను చాటారు.పోలీసు విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూనే క్రీడల్లోనూ రాణించి ఆయన విశేష గుర్తింపు పొందారు.

**ఏసీపీ పి.కాశిరెడ్డిని అభినందించిన సీపీ సుమతి**

బ్యాడ్మింటన్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన ఏసీపీ పి. కాశిరెడ్డిని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి (ఐపీఎస్) ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో ఆయన సాధించిన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచిన అధికారుల క్రీడా విజయాలు తోటి సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

**ఏసిపి కాశిరెడ్డికి ఎల్బీనగర్ జోన్ డిసిపి అనురాధ అభినందనలు**

5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ యందు బ్యాడ్మింటన్ విభాగంలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించిన వనస్థలిపురం డివిజన్ ఏసిపి పి. కాశిరెడ్డిని ఎల్బీనగర్ జోన్



డిసిపి అనురాధ అభినందించారు. తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో మల్కాజిగిరి పోలీస్ అధికారి పతకాలు సాధించడం పట్ల పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలువురు అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# రాంపూర్ లో 400 ఏళ్ల చరిత్ర కలిగిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెల్లువిరుస్తున్న భక్తి





**తలకొండపల్లి,అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో వెలసిన పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రతి శనివారం భక్తుల భజనలు,కీర్తనలతో మారుమోగుతోంది.సుమారు 400 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ ఆలయం ఈ ప్రాంత భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లుతోంది.ఇక్కడ స్వామి వారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం.ఈ నమ్మకంతోనే ప్రతి శనివారం సాయంత్రం ఆలయంలో స్థానిక భక్తులు,యువకులు,పెద్దలు కలిసి భజన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.మృదంగం, హార్మోనియం సహాయంతో వెంకటేశ్వర స్వామి కీర్తనలు, అన్నమయ్య సంకీర్తనలు ఆలపిస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోతున్నారు.ఆలయ ప్రాంగణంలో గంటలు,శంఖ నాదాల మధ్య భజనలు వింటుంటే ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది.ఈ భజన కార్యక్రమంలో భాగంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నారు.తలకొండపల్లి గ్రామానికి చెందిన అవంచ నరసింహారెడ్డి తన మొక్కుబడిలో భాగంగా గత 7 వారాలుగా ప్రతి శనివారం భజనకు వచ్చే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు.ఈ శనివారం తన కుటుంబ సభ్యుల సహకారంతో స్వయంగా ఆలయానికి వచ్చి భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డిస్తున్నారు.అన్నదానం వల్ల తన మొక్కు నెరవేరుతుందని,స్వామి వారి ఆశీస్సులు లభిస్తాయని ఆయన తెలిపారు.ఆయన చేస్తున్న సేవను గ్రామస్తులు,భక్తులు అభినందిస్తున్నారు.అన్నదానం అనేది అన్ని దానాల కంటే గొప్పదని పెద్దలు చెబుతుంటారని,అలాంటి సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని నరసింహారెడ్డి పేర్కొన్నారు.ప్రతి శనివారం ఈ కార్యక్రమానికి రాంపూర్ తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.భజన అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు, హారతులు ఇచ్చి,అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు.ఆలయ అభివృద్ధికి గ్రామస్తులంతా కలిసి కృషి చేయాలని,పురాతన ఆలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు సంపంగి బాలురాజు,ప్రావీన్ రెడ్డి,నాయకులు పాల కృష్ణారెడ్డి,తిక్కల యాదయ్య,స్వామి గౌడ్,అవంచ నరసింహారెడ్డి,రేణు రెడ్డి,మీ సేవ మల్లేష్,ఇంద్రకంటి రాఘువేందర్ గౌడ్,రాజేందర్,ప్రవీణ్,నరసింహ గౌడ్,భజన భక్తులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు.

# మండల స్థాయి పోషణ మహా ఆవశ్యకతపై అవగాహన

**బలవర్ధకమైన పోషకాహారంతోనే బిడ్డల ఎదుగుదల**



యాచారం, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండల స్థాయి పోషణ మహా - 2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పోషణ మహా ఆవశ్యకత, ముఖ్య ఉద్దేశాలను వివరించారు. ప్రతి తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలన్నదే పోషణ మహా ప్రాముఖ్యత అని చెప్పారు. మన అంగన్వాడీ మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో అందరిని భాగస్వాములను చేస్తున్నట్లు పేర్కొన్నారు. బిడ్డల ఎదుగుదలకు బలవర్ధకమైన పోషకాహారం దోహదపడుతుందని తద్వారా ప్రతి ఇంటిలో వైవిధ్యం పోషణలో సంతోషం ఉంటుందన్నారు. బిడ్డల ఆరోగ్యదాయకమైన పెరుగుదలకు బలమైన పోషకాహారం అవసరమన్నారు. అన్నప్రాసనతో పాటు వెల్ బేబీ షో నిర్వహించి బహుమతులు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సిడిపిఓ వినితా దేవి, ఎంఈఓ పాండురంగారెడ్డి, ఏపీఎం రవీందర్, సూపర్వైజర్లు తులసి, సరళ, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# గన్‌రాక్--టీచర్స్ కాలనీలో త్రాగునీటి వసతులకు రూ.32 కోట్లు



**బోయిన్ పల్లి, అక్టోబర్ 03.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని గన్‌రాక్--టీచర్స్ కాలనీలో సర్వీస్ రిజర్వాయర్, త్రాగునీటి మౌలిక వసతుల అభివృద్ధికి రూ.32 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు.నియోజకవర్గ ప్రజలకు మెరుగైన త్రాగునీటి సదుపాయాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేసిన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కంటోన్మెంట్‌లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై సీఎంతో చర్చించి, అవసరమైన వినతిపత్రాలను సమర్పించారు.

# కాకాగూడ గల్లీ పోచమ్మ ఆలయంలో ఘనంగా వార్షికోత్సవం



**బోయిన్ పల్లి, అక్టోబర్ 03.(ప్రజా జ్యోతి):** కాకాగూడ వార్డు-5లోని గల్లీ పోచమ్మ ఆలయంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి గజ్జెల నాగేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పన్నా సంతోష్, రావుల సతీష్, జంగ్లీ రాజు తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# హబ్సిగూడ జీజీ కాలనీ గ్యార్వీ ఉత్సవంలో పాల్గొన్న కంది శ్రవణ్ కుమార్ రెడ్డి

**గాంధీ గిరిజన బస్తీలో ఘనంగా ముస్లిం సోదరుల గ్యారీ ఉత్సవం**
**ముఖ్య అతిథిగా హాజరైన హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి**





**ఉప్పల్,అక్టోబర్ 03, ప్రజా జ్యోతి** :హబ్సీగూడ గాంధీ గిరిజన బస్తీలో ముస్లిం సోదరులు నిర్వహించిన గ్యార్వీ ఉత్సవం ఘనంగా జరిగింది. ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు పండుగకు హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, సుమన్ నాయక్, జలీల్, అజ్జు, చాంద్ పాషా, జాఫర్, సాహిల్, రషీద్, ఇబ్రాహీం, ఇస్మాయిల్, అఖిల్, అమీర్, యూసఫ్, యూనస్, ఆయుబ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ 8వ సాధారణ సమావేశం

- నగర మౌలిక వసతులు, చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యత
- డ్రైనేజీ అభివృద్ధి, వర్షపు నీటి నిర్వహణపై కీలక ప్రతిపాదనలు
- పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణకు బలోపేతం
- పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణకు చర్యలు
- ప్రజా సౌకర్యాలు, పట్టణ అభివృద్ధికి కొత్త ప్రణాళికలు





**ఉప్పల్ ,అక్టోబర్ 03, ప్రజా జ్యోతి** :మాల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ( ఎం ఎం సి ) స్టాండింగ్ కమిటీ 8వ సాధారణ సమావేశం శనివారం, అక్టోబర్ 03, 2026న మధ్యాహ్నం 1:00 గంటలకు తార్నాకలోని ఎం ఎం సి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ చ స్పెషల్ ఆఫీసర్ జయేష్ రంజన్, ఐ.ఏ.ఎస్. అధ్యక్షతన నిర్వహించబడింది.సమావేశంలో నగర మౌలిక వసతులు, వర్షపు నీటి నిర్వహణ, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, చెరువుల పునరుద్ధరణ, వ్యర్థాల నిర్వహణ, పట్టణ ప్రణాళిక, ప్రజా సౌకర్యాలు మరియు సమగ్ర పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను స్టాండింగ్ కమిటీ పరిశీలించింది.

**పట్టణ మౌలిక వసతులు ఓ డ్రైనేజీ అభివృద్ధి**

పెద్ద చెరువు (కుంట్లూర్ ట్యాంక్) నుంచి బూదాన్ కాలనీ మీదుగా పసుమాముల చెరువు వరకు ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పునర్నిర్మించడం, కొత్త డ్రైన్ల నిర్మాణం, నాళా అభివృద్ధి ప్రణాళిక ( ఎన్డిపి) అవసరమైన భూసేకరణకు సంబంధించిన ప్రతిపాదనను పరిశీలించారు.అలాగే స్ట్రాటెజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రాము ( ఎస్ ఎన్డీపీ ) ఫేస్-×× కింద నాసిన్ చెరువు నుంచి కొమటివాని కుంట వరకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణం, ఎం డి పి ఆమోదం, అవసరమైన భూసేకరణకు సంబంధించిన ప్రతిపాదనను కూడా సమావేశం పరిశీలించింది.చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యత

బోడుప్పల్ సర్కిల్‌లోని చింతల్ చెరువు పునరుద్ధరణ మరియు సమగ్ర అభివృద్ధికి రూ.20 కోట్ల పరిపాలనా అనుమతికి సంబంధించిన ప్రతిపాదనను పరిశీలించారు.

అదేవిధంగా ఘట్‌కేసర్ సర్కిల్‌లోని రాంపల్లి చెరువు పునరుద్ధరణసమగ్ర అభివృద్ధికి రూ.40 కోట్ల పరిపాలనా అనుమతికి సంబంధించిన ప్రతిపాదనను కూడా పరిశీలించారు.

**పారిశుధ్యం ఓ వ్యర్థాల నిర్వహణకు మౌలిక వసతులు**

నాగారం డివిజన్‌లో ఏబీసీ , సి డడి వేస్ట్, ఎస్ సి పి టి, బీటీ ప్లాంట్ లకు సంబంధించి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.495 లక్షలు, అలాగే ఓపెన్ ల్యాండ్ నుంచి ఓపెన్ నాలా వరకు యూజీడీ నిర్మాణానికి రూ.295 లక్షలు పరిపాలనా అనుమతికి సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలించబడ్డాయి.

**పర్యావరణ పరిరక్షణ ఓ జీవ వైవిధ్యం**

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బయోదివర్సిటీ మానేజ్మెంట్ కమిటీ (బీఎంసీ ) ఏర్పాటు చేయడానికి సంబంధించిన ప్రతిపాదనను పరిశీలించారు.

జీవ వనరుల పరిరక్షణ, వాటి సుస్థిర వినియోగం, జీవ వనరుల ద్వారా లభించే ప్రయోజనాల సమాన పంపిణీతో పాటు పీపుల్స్ బయోదివర్సిటీ రిజిస్టర్ (పీబిఆర్ ) తయారీ నిర్వహణకు బీఎంసీ కీలకంగా వ్యవహరించనుంది.

**ప్రజా సౌకర్యాలు ఓ పట్టణ అభివృద్ధి**

సైనిక్‌పురిలోని ఓపెన్ స్పేస్‌లో డాగ్ పార్క్ అభివృద్ధికి రూ.285 లక్షలు పరిపాలనా అనుమతికి సంబంధించిన ప్రతిపాదనను పరిశీలించారు.

అలాగే బండబావి ప్రాంతంలో మల్టీపర్పస్ అవుట్ డోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనను కూడా పరిశీలించారు.

**రోడ్ల అభివృద్ధికి కీలక ప్రతిపాదన**

పటేల్ నగర్ ఎస్ టి పి నుంచి డి మార్ట్ వరకు 36 మీటర్ల వెడల్పు గల రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ ( ఆర్ డి పి ) రహదారి నిర్మాణం/విస్తరణకు సంబంధించిన ఫేస్ -× పనులకు హైటెక్ సిటీ నిధుల కింద 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.97.50 కోట్ల పరిపాలనా అనుమతికి సంబంధించిన ప్రతిపాదనను సమావేశం పరిశీలించింది.

ఫతుల్లాగూడ సి డడి ప్రాసెసింగ్ ఫెసిలిటీ కి సంబంధించిన సప్లమెంటల్ అగ్రిమెంట్ , సైనిక్‌పురిలో ప్రతిపాదిత పెట్టు పార్క్ లో పెటఫోక్ గ్రూమింగ్ పాడ్స్ పైలట్ ప్రాజెక్ట్, ఎం ఎం సి కంట్రోల్ రూమ్ నిర్వహణకు సంబంధించిన ప్రతిపాదనలు, ఈపీఎఫ్ఓ స్టేటటరీ వాజ్ సెలింగ్ సవరణ, ప్రభుత్వ భూమి కేటాయింపు, న్యాయ విభాగానికి సంబంధించిన స్టాండింగ్ కౌని?్సస్ లీగల్ అసిస్టెంట్స్ నియామకం/కొనసాగింపు వంటి పలు అంశాలను కూడా స్టాండింగ్ కమిటీ పరిశీలించింది.

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, సమర్థవంతమైన పారిశుధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, సురక్షితమైన పట్టణ వాతావరణం మరియు సమగ్ర పట్టణ అభివృద్ధికి సంబంధించిన చర్యలను మరింత వేగవంతం చేసే దిశగా సమావేశంలో కీలక అంశాలను పరిశీలించారు.ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఓ స్పెషల్ ఆఫీసర్ జయేష్ రంజన్, ఐ.ఏ.ఎస్. తో పాటు ఎంఎంసి కమిషనర్, టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐ.ఏ.ఎస్., జోనల్ కమిషనర్లు సంచిత్ గంగ్వార్, ఐ.ఏ.ఎస్., వికాస్ మహతో, ఐ.ఏ.ఎస్., అదనపు కమిషనర్లు, రఘు ప్రసాద్, వేను గోపాల్, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, చీఫ్ సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, సెక్రటరీ రజినీ, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, యూబీడీ డిప్యూటీ డైరెక్టర్ సునంద, సూపరింటెండింగ్ ఇంజనీర్లు రమేష్ బాబు, నాగేందర్, రోహిణి, ఎల్.ఏ.ఓ, సరిత, చీఫ్ ఫైనాన్షియల్ అడ్వైజర్, వెంకటేశ్వర రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మాధవి లత, శ్రీ రవీందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచుల జాయింట్ చెక్కుల గడువు ఎత్తివేయాలి

- ఏడు రోజుల నిబంధనను ప్రభుత్వం వెంటనే తొలగించాలి
- బషీరాబాద్ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు రవికుమార్ డిమాండ్



**బషీరాబాద్ అక్టోబర్ 3 ప్రజా జ్యోతి**:ఉప సర్పంచుల జాయింట్ చెక్కులపై సంతకాలకు విధించిన ఏడు రోజుల గడువును ప్రభుత్వం ఎత్తివేయాలని బషీరాబాద్ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు రవికుమార్ డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిర్ణయం ప్రకారం జాయింట్ చెక్కులపై ఉప సర్పంచులు ఏడు రోజుల్లో సంతకాలు చేయకపోతే, వారి స్థానంలో పంచాయతీ అధికారులకు సంతకం చేసే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నిబంధన వల్ల ఉప సర్పంచుల అధికారాలు, బాధ్యతలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని రవికుమార్ తెలిపారు.ప్రజా అవసరాలు, గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులకు సంబంధించిన చెల్లింపులు సకాలంలో జరిగేలా నిబంధనలను పునఃపరిశీలించి, ఏడు రోజుల గడువును తొలగించాలని ఆయన ప్రభుత్...

# సోమన్‌గూర్తి విషాద ఘటనలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**పరిగి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి)**:వికారాబాద్ జిల్లా పూడూరు మండలం సోమన్‌గూర్తి గ్రామ శివారులో చోటుచేసుకున్న విషాద ఘటనలో మృతి చెందిన తల్లి, ఇద్దరు చిన్నారుల కుటుంబ సభ్యులను పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఘటన స్థలానికి చేరుకున్న ఆయన మృతులకు నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా జరిగిన విషాద సంఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మహేష్ రెడ్డి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారి దుఃఖంలో తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఇలాంటి ఘటనలు సమాజాన్ని కలచివేస్తాయని పేర్కొన్న ఆయన, కుటుంబ కలహాలు లేదా ఇతర సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని అన్నారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని కోరారు.

ఈ పరామర్శలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రాధాన్యం

ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీదేవి

**కామారెడ్డి :** అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు పారదర్శకమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే అధికారుల ప్రధాన లక్ష్యమని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, మున్సిపల్ పరిపాలన శాఖ కార్యదర్శి శ్రీదేవి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అధికారులు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. ఓటర్ల నమోదు, జాబితా శుద్ధీకరణ ప్రక్రియలో అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పౌరులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలివెళ్లిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితాను శుద్ధీకరించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు, అభ్యంతరాలు, ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఓటు హక్కు పొందే యువతలో అవగాహన పెంచేందుకు పాఠశాలలు, కళాశాలల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ 78 శాతం పూర్తయినట్లు అధికారులు వివరించారు. పారదర్శకమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీదేవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో ప్రభాకర్, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవితేజ, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలుపే లక్ష్యం..





**పరిగి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వారి నివాసంలో పరిగి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొప్పుల మహేష్‌రెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడిని కలిసి ఓటరుగా నమోదు చేయించేలా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వికారాబాద్ జిల్లా నుంచి భారీ సంఖ్యలో పట్టభద్రుల ఓట్లను నమోదు చేయించి, క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని సూచించారు.బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మీర్ మహేమూద్ అలీ మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ నాయకత్వం నిర్ణయించిన అభ్యర్థిని మంచి మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.రాష్ట్ర నాయకుడు కొప్పుల అనిల్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం నిర్ణయించిన అభ్యర్థిని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంచి మెజారిటీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని కోరారు.పట్టభద్రుల నియోజకవర్గాల ఓటర్ల జాబితాను తాజాగా రూపొందించే ప్రక్రియ ప్రారంభమైంది. అర్హులైన పట్టభద్రులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో దోమ మాజీ జెడ్పీటీసీ నాగిరెడ్డి, మాజీ ఏయంసి చైర్మన్ ఏ. సురేందర్, మాజీ ఎంపీపీ కరణం అరవింద్‌రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, రవికుమార్, మిదిగడ్డ శ్రీనివాస్, మాదారం సర్పంచ్ రాములు తో పాటు వివిధ మండలాల ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సేవకులుగా పనిచేస్తామన్న హామీని నిలబెట్టుకున్న కౌన్సిలర్లు





**తాండూరు అక్టోబర్ 3 ప్రజా జ్యోతి :-** తాండూర్ పురపాలక సంఘంలోని పలువురు వార్డు కౌన్సిలర్లు ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడం కోసం కాలనీలో నెలకొన్న పలు సమస్యలను స్వయంగా పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఆయా కాలనీల్లో పేరుకుపోతున్న సమస్యలపై మున్సిపల్ యంత్రాంగం నిర్లక్ష్యం చేయడంతో ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా ఉండేందుకు స్వంత డబ్బులతో వార్డులోని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నడుంబిగించారు. ఇదివరకు బిజెపి కౌన్సిలర్ అంతారం కిరణ్ పారిశుద్ధ్యపు పనులు చేయగా, బి ఆర్ ఎస్ కౌన్సిలర్ జావీద్ వీధి దీపాల ఏర్పాటు వంటి కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా శనివారం రోజు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ బంటు వేణు గోపాల్ వార్డులో నెలకొన్న పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరచడం కోసం జెసిపి సహాయంతో ముళ్ల పొదలు డ్రైనేజీ కాలువను తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో ఆ వార్డు కౌన్సిలర్ల పై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందనే సమాచారం కొనసాగుతుంది. మరోవైపు ఎన్నికల సమయంలో మీకు సేవకులుగా పనిచేస్తాం మీకే సమస్య వచ్చినా పరిష్కరిస్తాం అని ఇచ్చిన హామీ కూడా నెరవేర్చినట్లు అవుతుందనే చర్చ కూడా కొనసాగుతుంది.

# మోమిన్ పెట్ మండల పరిధిలో. పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు సిరిసిల్ల మీూా గౌరవ కేటీఆర్ ఆదేశాల మేరకు



**మోమిన్ పెట్ అక్టోబర్ 3 ప్రజా జ్యోతి )** మోమిన్ పేట్ అదేవిధంగా మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు మాజీ మీూా గౌరవ డాక్టర్ మెతుకు ఆనంద్ గారి పిలుపు మెరకు అట్లనే మాజీ మండల పార్టీ అధ్యక్షులు దబ్బని వెంకట్ గారి చూచన మెరకు మీాజ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరంపై మర్పల్లి మాజీ ాావీజ చైర్మన్ శ్రీ కాంత్ గౌడ్,మాజీ యూత్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి ఈరోజు మోమిన్ పేట్ మండల పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో చర్చించారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకునేలా అవగాహన కల్పించి, నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని నాయకులతో చర్చించారు.అర్హత ఉన్న ప్రతి ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేద్దాం. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు